

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 462 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 12 ఆగస్టు 2025 | వెల : 4/-




## రియల్ డీలా!

- భారీగా తగ్గిన ఆస్తుల రిజిస్ట్రేషన్లు
- అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక సంక్షోభానికి తోడు పెరిగిన భూముల ధరలు..
- హైడ్రా కూల్చి వేతలతో ఆస్తుల క్రయవిక్రయాలపై తీవ్ర ప్రభావం చూపాయి
- రెండేళ్లతో పోలిస్తే ప్రస్తుతం ఆస్తుల రిజిస్ట్రే షన్ల సంఖ్య భారీగా తగ్గింది.

రంగారెడ్డి

రియల్ భూం రంగారెడ్డి జిల్లాలో పడిపోయింది. అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక సంక్షోభానికి తోడు పెరిగిన భూముల ధరలు.. హైడ్రా కూల్చి వేతలతో ఆస్తుల క్రయవిక్రయాలపై తీవ్ర ప్రభావం చూపాయి. రెండేళ్లతో పోలిస్తే ప్రస్తుతం ఆస్తుల రిజిస్ట్రే షన్ల సంఖ్య భారీగా తగ్గింది. 2023 జనవరి నుంచి జూలై వరకు జిల్లావ్యాప్తంగా 1,47,091 ఆస్తులకు రిజిస్ట్రేషన్లు కాగా వీటి ద్వారా - మిగతా3లో

### ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా

# తీసుకువెళ్లాలి





- సీఎం రేవంత్‌రెడ్డితో మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ.. కీలక అంశాలపై చర్చ
- ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం
- ఈ సమావేశంలో మెజారిటీ నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి
- ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ఆ సమావేశంలోనే నిర్ణయం


హైదరాబాద్:

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ ముగిసింది. గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ నేతల అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకోవాలని నేతలు నిర్ణయించారు. ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై - మిగతా3లో



## ఎస్పీజీలో తొలి మహిళా ఆఫీసర్.. ఎవరీ అదాసో కపేసా?

- ఇటీవల మోదీ బ్రిటన్ పర్యటనలో భాగంగా ఓ ఫొటో వైరలైంది
- ఉత్తరాఖండ్ పిథోడ్‌గఢ్‌లోని 55వ బెటాలియన్‌లో సేవలందించేవారు
- కఠినమైన ప్రమాణాలతో ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన భద్రతాదళాల్లో ఒకటిగా పేరుపొందిన ఎస్పీజీ బృందంలో కపేసా ప్రవేశించడం వ్యూహాత్మకం



## పిల్లికి ఇంటి ధృవీకరణ పత్రం?

- నవ్వులు పూయిస్తున్న దరఖాస్తు!
- రోహ్తాస్ జిల్లాలో 'క్యాట్ కుమార్' అనే పేరుతో ఒక పిల్లికి నివాస ధృవీకరణ పత్రం సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేయడం సంచలనం
- ధరఖాస్తులో పిల్లి ఫోటో, ఇమెయిల్, ఫోన్ నంబర్ వివరాలు సైతం వెల్లడి
- త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై వివాదం నెలకొన్నది

## స్పష్టమైన ఓటర్ల జాబితాను డిమాండ్ చేస్తున్నా

- కర్ణాటకలో తమ పార్టీ అధికారంలోకి వచ్చాక ఓ నియోజక వర్గంలో సర్వే నిర్వహించగా.. దాదాపు లక్ష నకిలీ ఓట్లు తేలాయి
- ఈ నిజం దేశం ముందున్నా .. ఎన్నికల సంఘం మాత్రం దీనిపై మౌనం వహించడం ఆశ్చర్యంగా ఉంది
- 'ఒక మనిషి , ఒక ఓటు' కోసం ఈ పోరాటం చేస్తున్నాం
- స్పష్టమైన ఓటర్ల జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ





## 2024-25 ఆర్థిక సంవత్సరంలో.. 2.17 లక్షల నకిలీ కరెన్సీ నోట్లు గుర్తింపు

- ఇందులో 1.17 లక్షలకుపైగా కొత్త రూ.500 నకిలీ నోట్లు
- 2023-24 ఆర్థిక సంవత్సరంలో 2.23 లక్షలకుపైగా నకిలీ నోట్లు
- ఆర్బీఐ చట్టం 1934లోని సెక్షన్ 25 ప్రకారం కొత్త భద్రతా ఫీచర్లు, కొత్త డిజైన్లు ప్రవేశపెట్టేందుకు చర్యలు

## దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి



- పార్టీ విలీనంపై కేసీఆర్ అత్యవసర సమావేశం..!
- బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన ముఖ్య అనుచరులతో వరుసగా సమావేశాలు
- అందులో భాగంగా సోమవారం పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో సమావేశం
- ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై చర్చించారు
- అలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా నిర్ణయించారు

సంగారెడ్డి

ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన ముఖ్య అనుచరులతో వరుసగా సమావే శాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమా ర్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై వారు కూలంకుషంగా చర్చించారు. అలాగే - మిగతా3లో



## 6 గ్యారంటీలతో దిగజారిన ఆర్థిక వ్యవస్థ

- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఆర్థిక రంగం దెబ్బతింటోంది
- రాష్ట్ర ఆదాయం తగ్గడం ప్రమాద ఘంటికలను మోగిస్తోంది
- కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గింది

హైదరాబాద్

తెలంగాణ అభివృద్ధిలో తీవ్రమైన క్షీణత కనిపిస్తోంది. ఇదంతా చూడాల్సి వస్తుందని ఎప్పుడూ ఊహించలేదు అని తాజా కాగ్ నివేదిక అందుకు అద్దం పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఫల్యం, చేతికానితనం కారణంగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి త్రైమాసికంలో తెలంగాణ ఆదాయం బాగా తగ్గిందని కాగ్ నివేదికలో వెల్లడైందన్నారు. 'కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం 6 గ్యారంటీలను ఇచ్చింది. కానీ అదే హామీలు తెలంగాణ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీశాయి. ఆర్థిక రంగానికి హామీలే తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. తెలంగాణ ప్రభుత్వ ఆదాయం తగ్గుముఖం పడుతోంది, మరోవైపు అప్పులు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇది రాకెట్ శాస్త్రం మాత్రం కాదు. అందరికి అర్థమయ్యే లెక్కలు, వివరాలే. కాంగ్రెస్ నేతల అనుభవ లేమి, పాలనా వైఫల్యంతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పతనం అవుతోంది..కాంగ్రెస్ ప్రభుత్వం ?2,738 కోట్లు మిగులు - మిగతా3లో

## భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

- తెలంగాణకు అలర్ట్.. 17 జిల్లాల్లో 13 నుంచి భారీ వానలు
- పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం
- రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ నెల 13వ తేదీ నుంచి 16 వరకు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం



# పాక్ ఆర్మీ చీఫ్‌కు భారత్ స్ట్రాంగ్ కౌంటర్



“మాతో పాటు సగం ప్రపంచాన్ని నాశనం చేస్తాం” అంటూ పాక్ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ చేసిన పిచ్చి ప్రేలాపనలపై భారత్ స్పందించింది. మునీర్ వ్యాఖ్యలు అత్యంత బాధ్యతారాహిత్యమైనవిగా మండిపడింది. ఇలాంటి అణు బెదిరింపులకు భయపడేది లేదని.. జాతీయ భద్రత కోసం అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. అమెరికాలో పాక్ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. “మునీర్ వ్యాఖ్యలు అత్యంత బాధ్యాతారాహిత్యంగా ఉన్నాయి. ఈ వ్యాఖ్యలు కేవలం ప్రాంతీయ భద్రతను మాత్రమే కాదు.. అంతర్జాతీయ భద్రతలను పాక్ ఎలా ప్రమాదంలోకి నెట్టేస్తుందో తెలియజేస్తోంది. పాకిస్థాన్ ఆర్మీకి అమెరికా మద్దతు ఇచ్చినప్పుడల్లా.. వారి నిజస్వరూపం బయటపెడుతున్నారు” అని విమర్శలు గుప్పించింది. అమెరికా పర్యటనలో ఉన్న పాకిస్థాన్ సైన్యాధిపతి అసీమ్ మునీర్.. అక్కడి నుంచే భారత్‌పై కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. తమది అణ్వాయుధ దేశమని.. అవసరమైతే అణు యుద్ధానికి దిగుతామని బహిరంగంగా బెదిరింపులకు దిగారు. తాము నాశనమైతే.. తమతో పాటు సగం ప్రపంచాన్ని పతనం వైపునకు తీసుకెళ్తా మంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై భారత ప్రభుత్వ వర్గాలు సోమవారం స్పందించాయి. అసీమ్ మునీర్ చేసిన అణు బెదిరింపులను తీవ్రంగా ఖండించాయి. “పాకిస్తాన్ అణు ఆయుధాలు కలిగి ఉండటం పట్ల ప్రజలు ఆందోళన చెందడం సహజం, ఇది పాకిస్తాన్‌లో ప్రజాస్వా మ్యం లేకపోవడం, సైన్యం దేశాన్ని నియంత్రిస్తున్నదానికి సంకేతం. అయితే పాక్‌లోని అణు ఆయుధాలు ప్రభుత్వేతర శక్తుల(ఉగ్రవాదుల) చేతుల్లోకి వెళ్లే ప్రమాదం నిజంగా ఉంది” అని భారత్ పేర్కొంది. ఫ్లోరిడాలోని టాంపాలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న మునీర్.. అక్కడి పాక్ పౌరులను ఉద్దేశించి ప్రసంగించారు. “సింధూ నదిపై భారత్ డ్యామ్‌లు నిర్మించే వరకు మేం ఎదురుచూస్తాం. మా వద్ద క్షిపణులకు లోటు లేదు. వారు కట్టే ఆనకట్టలను 10 క్షిపణులతో పేల్చేస్తాం. మాది అణ్వాయుధ సామర్థ్యం కలిగిన దేశం. ఒకవేళ భవిష్యత్తులో న్యూఢిల్లీ నుంచి మా అస్థిత్వానికి ముప్పు ఎదురైతే.. మాతో పాటు సగం ప్రపంచాన్ని నాశనం చేస్తాం” అంటూ వ్యాఖ్యలు చేశారాయన. ఇదిలా ఉంటే.. అసీమ్ మునీర్ అమెరికా వెళ్లడం రెండు నెలల్లో ఇది రెండోసారి. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ ఇచ్చిన విందులో పాక్ ఆర్మీ చీఫ్ పాల్గొన్నారు. ఆ సమయంలో అమెరికా అధ్యక్షుడికి నోబెల్ బహుమతి ఇవ్వాలని అధికారికంగా ప్రతిపాదించారు. భారత్‌పై ట్రంప్ సుంకాల భారం మోపుతున్న వేళ మునీర్ అమెరికాలో పర్యటిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమానికి పాకిస్థాన్ సంతతికి చెందిన పౌరులతో పాటు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ప్రతినిధులు కూడా హాజరైనట్లు తెలుస్తోంది. మరోవైపు, పాక్ తదుపరి అధ్యక్ష పదవి రేసులో మునీర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అమెరికా గడ్డ నుంచి ఓ దేశంపై మరో దేశం ఇలా అణు బెదిరింపులకు పాల్పడటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

# యూపీని ముంచేసిన వరదలు
# 9 జిల్లాలు అతలాకుతలం



ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వరద ప్రభావిత ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మంత్రులు వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తున్నారు. సహాయ సామగ్రిని పంపిణీ చేయడంతో పాటు, మంత్రులు బాధితుల యోగక్షేమాలను కూడా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని 36 జిల్లాల్లోని 92 తహసీళ్ళు, 1,877 గ్రామాలు ప్రస్తుతం వరదల బారిన పడ్డాయని రిలీఫ్ కమిషనర్ భాను చంద్ర గోస్వామి తెలిపారు. ఈ ప్రాంతాల్లో 6,42,913 మంది వరదల బారిన పడ్డారు, వారికి సహాయం అందించబడిందని చెప్పారు.వరద కారణంగా 84,700 పశువులను సురక్షిత ప్రదేశానికి తరలించారు. ఇప్పటివరకు, వరద కారణంగా 573 మంది ఇళ్ళు దెబ్బతిన్నాయి.వాటిలో 465 మందికి సహాయ మొత్తాన్ని అందించారు. రాష్ట్రంలో 61,852 హెక్టార్లకు పైగా ప్రాంతం వరద ప్రభావానికి గురైంది. 2,610 పడవలు, మోటారు పడవల సహాయంతో ఈ ప్రభావిత ప్రాంతాలకు సహాయ సామగ్రిని పంపిణీ చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ ప్రాంతాలలో 67,169 ఆహార ప్యాకెట్లు, 7,99,734 భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాలలో బాధితులకు లంగర్ ద్వారా ఆహారం అందిస్తున్నారు.ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించబడుతున్నాయంటే వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులతో పాటు పశువుల భద్రత, ఆహారాన్ని యోగి ప్రభుత్వం పూర్తిగా చూసుకుంటోంది. ఇప్పటివరకు, పశువులకు 11,640 క్వింటాళ్ల గడ్డిని పంపిణీ చేశారు. దీనితో పాటు, 5,83,758 క్లోరిన్ మాత్రలు, 2,88,860 రాఖీ ప్యాకెట్లను కూడా పంపిణీ చేశారు. తద్వారా నీటి ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించవచ్చు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మొత్తం 475 ఆశ్రయాలు వరద బాధితులకు ఆశ్రయం ఇస్తున్నాయి. ఈ ప్రదేశాల్లో 65,437 మంది తాత్కాలికంగా నివసిస్తున్నారు. వరద బాధితులను 1,124 వైద్య బృందాలు వైద్య సహాయం అందిస్తున్నాయి. దీనితో పాటు, 1,517 వరద స్థావరాలను ఏర్పాటు చేశారు, ఇవి ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాయి.ఏ జిల్లా వరదల బారిన పడ్డాయంటే ప్రస్తుతం రాష్ట్రంలోని 36 జిల్లాలు వరదల బారిన పడ్డాయి. వీటిలో అయోధ్య, బహ్రైచ్, బారాబంకి, బస్తీ, కస్గంజ్, హర్దోయి, మొరాదాబాద్, ముజఫర్‌నగర్, షాజహాన్‌పూర్, భదోహి, శ్రావస్తి, ఉన్నావ్, ఫరూఖాబాద్, మీరట్, హాపూర్, గోరఖ్‌పూర్, గోండా, బిజ్నోర్, బదౌన్, కాన్పూర్ నగర్, లఖింపూర్, బిజ్నోర్, బికోరాల్‌యాండా, బికోరాల్యా, బి. ఘాజీపూర్, మిర్జాపూర్, ప్రయాగ్‌రాజ్, వారణాసి, చందౌలీ, జలౌన్, కాన్పూర్ దేహత్, హమీర్‌పూర్, ఇటావా, ఫతేపూర్. ఈ జిల్లాలన్నింటిలోనూ సహాయక చర్యలు శరవేగంగా జరుగుతున్నాయి.వారణాసి, గోండా, బహ్రైచ్, ఫతేపూర్‌లలో పర్యటించిన మంత్రులు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సూచనల మేరకు మంత్రి వరద ప్రభావిత ప్రాంతాలను నిరంతరం పరిశీలిస్తున్నారు. ఆయన వరద బాధితులను కలుసుకుని, వారికి సహాయ సామాగ్రిని పంపిణీ చేయడంతో పాటు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటున్నారు. అదే సమయంలో ఈ సంక్షోభ సమయంలో ప్రభుత్వం వారితో ఉందని వరద బాధితులకు ఆయన హామీ ఇస్తున్నారు. వారణాసిలో మంత్రి దయాశంకర్ మిశ్రా దయాళు కొత్వాన్ కపిల్ధారలో వరద బాధిత ప్రజలకు సహాయ సామాగ్రిని పంపిణీ చేశారు.వరద నీరు తగ్గుతున్న ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. స్టాంపులు, కోర్టు రిజిస్ట్రేషన్ ఫీజుల రాష్ట్ర మంత్రి (స్వతంత్ర బాధ్యత) రవీంద్ర జైస్వాల్, సిక్రౌల్ వార్డులోని వరద బాధితులకు సహాయ సామగ్రిని అందిస్తూ, విపత్తు సమయాల్లో ప్రభుత్వం, అధికారులు బాధితులకు అండగా నిలుస్తుందని చెప్పారు. ఈ సమయంలో ప్రభుత్వం, అధికారుల నుంచి తమకు లభిస్తున్న మద్దతు పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.జలశక్తి మంత్రి గోండా, బహ్రైచ్‌లలో పర్యటించారు అదేవిధంగా, జలశక్తి మంత్రి స్వతంత్ర దేవ్ సింగ్ గోండా , బహ్రైచ్ వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. గోండా పర్యటనలో ఎమ్మెల్యే తారాబ్‌గంజ్ ప్రేమ్ నారాయణ్ పాండే కూడా ఉన్నారు. తహసీల్ తారాబ్‌గంజ్‌లోని ఐలిపరసోలి వరద ప్రభావిత ప్రాంతంలోని వరద బాధిత గ్రామస్తులకు మంత్రి వరద సహాయ కిట్లను పంపిణీ చేశారు. దీని తరువాత బహ్రైచ్‌లోని తహసీల్ మహసిలోని గ్రామ పంచాయతీ సచివాలయం పచ్‌దేవ్రీకి చేరుకుని, నీటి ఎద్దడి, కోతతో బాధపడుతున్న ప్రజలతో సంభాషించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయ చర్యలకు నిధుల కొరత అడ్డుకాదని ఆయన అన్నారు


# మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ?

### ధన్‌ఖడ్ రాజీనామాపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రతిపక్షాలు



**న్యూడిల్లీ :** ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేశారు. ఆయన నిర్ణయం అందరినీ షాక్‌కు గురి చేసింది. ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోతున్నారు. దీంతో ‘జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?’ అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.ఇదే విషయమై శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షా కు లేఖ రాశారు. ధన్‌ఖడ్‌ను తాము చేరుకోలేకపోతు న్నామని, ఆయన ఎక్కడ ఉన్నారంటూ ప్రశ్నించారు. ఆయన ఆరోగ్యంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. రాజీనామా చేసినప్పటి నుంచి ధన్‌ఖడ్ గురించి ఎలాంటి సమాచారం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన భద్రతపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది..? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా..? అని ప్రశ్నించారు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ ఎంపీలు ప్రయ త్నించినట్లు చెప్పారు. కానీ, ఆయన్ని చేరుకోలేక పోతున్నట్లు వెల్లడించారు. ఆయన ప్రస్తుత లొకేషన్ ఏంటి? ఆయన ఆరోగ్యం ఎలా ఉంది?వంటి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని లేఖలో సంజయ్ రౌత్ పేర్కొన్నారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది.

## పిల్లికి ఇంటి ధృవీకరణ పత్రం?



**పాట్నా:** బీహార్ రాష్ట్రం మరోసారి విచిత్రమైన ఘటనతో వార్తల్లో నిలిచింది. రోహ్తాస్ జిల్లాలో ‘క్యాట్ కుమార్’ అనే పేరుతో ఒక పిల్లికి నివాస ధృవీకరణ పత్రం సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేయడం సంచలనంగా మారింది. ఈ దరఖాస్తులో తండ్రి పేరు క్యాటీ బాస్,తల్లిపేరు కటియా దేవిగా పేర్కొనడం గమనార్హం. జూలై 29 రోహ్తాస్ జిల్లా నస్రిగంజ్ బ్లాక్ అటిమిగంజ్ గ్రామ నివాసి రైట్ టూ పబ్లిక్ సర్వీస్ డొమైన్‌లో తన పిల్లికి ఇంటి సర్టిఫికెట్ కావాలని ధరఖాస్తు చేశారు. ధరఖాస్తులో పిల్లి ఫోటో, ఇమెయిల్, ఫోన్ నంబర్ వివరాలు సైతం వెల్లడించారు. దీంతో జిల్లా కలెక్టర్ ఉదితా సింగ్ ఆదేశాల మేరకు నస్రిగంజ్ రెవెన్యూ అధికారి కౌశల్ పటేల్ కేసు నమోదు చేశారు. నస్రిగంజ్ పోలీస్ స్టేషన్‌లో తన పిల్లికి ఇంటి అడ్రస్ కోసం హౌస్ సర్టిఫికెట్ జారీ చేయాలని ఆర్‌టీపీఎస్ డొమైన్‌లో అప్లయి చేసుకున్న అజ్ఞాత వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే, ఈ దరఖాస్తును ప్రభుత్వ వ్యవస్థను అపహాస్యం చేయడానికి చేసిన ప్రయత్నంగా అధికారులు భావిస్తున్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై వివాదం నెలకొన్నది. ఈ నేపథ్యంలో ఇటీవల ‘డాగ్ బాబు’, ‘డాగేష్ బాబు’ పేరుతో నివాస ధృవీకరణ పత్రాల కోసం ధరఖాస్తు చేసుకోవడం చర్చాంశనీయంగా మారింది.

## ఎస్పీజీలో తొలి మహిళా ఆఫీసర్..
## ఎవరీ అదాసో కపేసా?



**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత పొందే ఏకైక వ్యక్తి ప్రధాని మోదీ. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ ఆయన్ను అనుక్షణం కంటికిరెప్పలా కాపాడుతుంది. ఇటీవల మోదీ బ్రిటన్ పర్యటనలో భాగంగా ఓ ఫొటో వైరలైంది. ప్రధాని వెనుకాల ఉన్న మహిళా ఎవరనే విషయం ఆసక్తిగా మారింది. ఆమె పేరు అదాసో కపేసా ఎస్పీజీలో తొలి మహిళా ఆఫీసర్‌గా ఘనత సాధించారు. ఆమె గురించి కొన్ని విశేషాలివీ..!
మణిపుర్ సేనాపతి జిల్లాలోని కైబీ గ్రామం అదాసో కపేసా స్వస్థలం. సశస్త్ర సీమా బల్‌లో చేరిన ఆమె.. ఉత్తరాఖండ్ పిథోడ్‌గఢ్‌లోని 55వ బెటాలియన్‌లో సేవలందించేవారు. ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిణి అయిన ఆమె ఎస్పీజీలో డిప్యుటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్నారు. ఇందులోకి ప్రవేశించడం ఆషామాషీ వ్యవహారం కాదు. యుద్ధ మెలకువలు, వ్యూహాత్మక నిఘా, హై సెక్యూరిటీ ప్రొటోకాల్ నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే తీరు అంశాల్లో కచ్చితత్వం కనబర్చిన కపేసా ఇందులో అడుగుపెట్టారు. కఠినమైన ప్రమాణాలతో ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన భద్రతాదళాల్లో ఒకటిగా పేరుపొందిన ఎస్పీజీ బృందంలో కపేసా ప్రవేశించడం వ్యూహాత్మకం, చరిత్రాత్మకంగానూ భావిస్తున్నారు. ముఖ్యంగా భద్రతా బలగాల్లో స్త్రీ, పురుష భేదం లేదని నిరూపించే ప్రయత్నం చేశారు. 1985లో ఎస్పీజీ ఏర్పాటైనప్పటి నుంచి ఓ మహిళా అధికారిణి ఇందులో విధులు నిర్వర్తించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ప్రధాని బ్రిటన్ పర్యటనలో కపేసా విధుల్లో ఉండటంతో ఆమెపై సోషల్ మీడియాలో ప్రశంసలు కురిశాయి. ఆమె సరికొత్త ఘనత సాధించారని, శక్తికి ప్రతిరూపంగా, ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారంటూ నెటిజన్లు స్పందించారు.

## స్పష్టమైన ఓటర్ల జాబితాను డిమాండ్ చేస్తున్నా

**ఇంటర్నెట్ డెస్క్:** ప్రతి భారతీయుడికి ఓటు హక్కు కోసం ప్రతిపక్షాలు నిరసన తెలుపుతున్నాయని, స్పష్టమైన ఓటర్ల జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నానని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కర్ణాటకలో తమ పార్టీ అధికారంలోకి వచ్చాక ఓ నియోజక వర్గంలో సర్వే నిర్వహించగా.. దాదాపు లక్ష నకిలీ ఓట్లు తేలాయన్నారు. ఈ నిజం దేశం ముందున్నా .. ఎన్నికల సంఘం మాత్రం దీనిపై మౌనం వహించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని దిల్లీలో విపక్ష ఎంపీలు ‘పార్లమెంట్ టు ఈసీ’ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి బస్సులో తరలించారు. ఇది రాజకీయ పోరాటం కాదు, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుతున్నామని ఆయన తెలిపారు. ‘ఒక మనిషి , ఒక ఓటు’ కోసం ఈ పోరాటం చేస్తున్నామన్నారు. స్పష్టమైన ఓటర్ల జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

## 2024-25 ఆర్థిక సంవత్సరంలో..
## 2.17 లక్షల నకిలీ కరెన్సీ నోట్లు గుర్తింపు

**న్యూఢిల్లీ:** 2024-25 ఆర్థిక సంవత్సరంలో వివిధ డినామినేషన్లకు చెందిన 2.17 లక్షలకు పైగా నకిలీ కరెన్సీ నోట్లను గుర్తించారు. ఇందులో 1.17 లక్షలకుపైగా కొత్త రూ.500 నకిలీ నోట్లు ఉన్నాయి. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లోక్‌సభకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 2.23 లక్షలకుపైగా నకిలీ నోట్లను గుర్తించినట్లు తెలిపారు. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరంలో వివిధ డినామినేషన్లకు చెందిన 2.17 లక్షలకు పైగా నకిలీ నోట్లు బయటపడినట్లు చెప్పారు. ఇందులో అత్యధికంగా కొత్త రూ.500కు చెందిన 1,17,722 నకిలీ నోట్లు ఉన్నాయని అన్నారు. అలాగే రూ.100 డినామినేషన్లకు చెందిన 51,069 నకిలీ నోట్లు, రూ.200కు చెందిన నకిలీ నోట్లు 32,660 ఉన్నాయని పార్లమెంట్‌కు వెల్లడించారు. కాగా, కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)తో సంప్రదించి కరెన్సీ నోట్ల భద్రతను సమీక్షిస్తున్నది ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. ఆర్బీఐ చట్టం 1934లోని సెక్షన్ 25 ప్రకారం కొత్త భద్రతా ఫీచర్లు, కొత్త డిజైన్లు ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తద్వారా నకిలీ నోట్ల కట్టడికి నిరంతరం ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. ఆర్బీఐకు సంబంధించిన ఇతర ప్రశ్నలకు కూడా కేంద్ర మంత్రి సమాధానమిచ్చారు.

# భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం



**హైదరాబాద్:** తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉండటంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ నెల 13వ తేదీ నుంచి 16 వరకు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇక, సోమవారం, మంగళవారం కూడా పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 13వ తేదీ నుంచి 16 వరకు.. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, మెదక్, వికారాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్గొండ, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయి.

**నేడు, రేపు భారీ వర్షాలు..**

సోమ, మంగళవారాల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయి. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నాయి. మిగతా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడనున్నాయి. ఇక, ఆదివారం నిర్మల్ జిల్లా అక్కాపూర్‌లో 11.05 సెంటీమీటర్లు, సూర్యాపేట జిల్లా ఫణిగిరిలో 8.93, ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో 7.28, వరంగల్ జిల్లా దుగ్గొండిలో 6.70 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. హైదరాబాద్‌తో పాటు నారాయణపేట, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి జిల్లాల్లోనూ అక్కడక్కడ భారీ వర్షాలు కురిశాయి. మరోవైపు.. ఏపీలో రాబోయే రోజుల్లో వర్షాలు జోరందుకునే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇవి మరో రెండు రోజుల పాటు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. సోమ, మంగళవారాల్లో ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు పడే సూచనలున్నాయి. సోమ, మంగళవారాల్లో రాయలసీమలో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే ఆస్కారం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. పశ్చిమ, వాయవ్య గాలుల ప్రభావంతో తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. పలుచోట్ల పిడుగులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడనున్న నేపథ్యంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# కవితది వ్యూహాత్మకమా...



**హైదరాబాద్ :** కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ పార్టీలో సీనియర్ మహిళా నాయకురాలు, తెలంగాణ ఉద్యమ నాయకురాలు. గులాబీ పార్టీ నుండి ఎంపీగా గెలిచిన మహిళా నేత. ప్రస్తుతం ఆ పార్టీ నుండే ఎమ్మెల్సీగా పని చేస్తున్నారు. అంతేకాకుండా, స్వయానా బీఆర్ఎస్ చీఫ్ కూతురుగా పార్టీలో గుర్తింపు పొందిన నేత. అయితే గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత రాజకీయ పరిణామాలకు తగ్గట్టుగా తనదైన రాజకీయ భాష్యాన్ని తన చర్యల ద్వారా కవిత చెప్పకనే చెబుతున్నారు. సొంత పార్టీతోనే ఢీ అంటే ఢీ అనేలా సవాల్ విసురుతున్నారు. వ్యూహాత్మక కార్యాచరణతో గులాబీ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు. మద్యం కుంభకోణం ఆరోపణలతో జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత కవిత తన సొంత ఎజెండాతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్‌కు రాసిన లేఖ బయటకు రావడం, ఆ తర్వాత మీడియా సమావేశంలో తన లేఖను బయటపెట్టిన వారి పేర్లు వెల్లడి చేయాలని పార్టీని డిమాండ్ చేయడం తెలిసిందే. సమయం, సందర్భం చిక్కినప్పుడల్లా గులాబీ ముఖ్య నేతలపై కవిత రాజకీయ విమర్శలు చేస్తూనే ఉన్నారు. పార్టీలో తనకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని బహిరంగంగానే మీడియా ముందు కవిత తన ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం.అంతటితో మౌనంగా ఉండని కవిత, తన ఆధ్వర్యంలో నడిచే తెలంగాణ జాగృతి సంస్థను బలోపేతం చేసే దిశగా పలు చర్యలు చేపట్టారు. మరోవైపు, కాళేశ్వరం కమిషన్ బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇందిరా పార్కు వద్ద ధర్నాకు దిగారు. బీఆర్ఎస్ పార్టీ చేయనిది తాను కేసీఆర్ కోసం ఈ ధర్నా చేపడుతున్నట్లు ప్రకటించి, పార్టీకి, పార్టీ కార్యకర్తలకు తనదైన శైలిలో రాజకీయ సందేశం పంపారు. ఆ తర్వాత బీసీ ఉద్యమ కార్యాచరణను ఎత్తుకొని మరోసారి ఇందిరా పార్కు వద్ద ధర్నా చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అనుమతి లేకుండానే తాను ఆయా రాజకీయ పార్టీల నేతలను కలుసుకుని మద్దతు కోరడం విశేషం. ఈ చర్యలతోనే కవిత తన సొంత దారి తాను చూసుకుంటున్నానన్న సందేశం చెప్పకనే చెప్పారు.బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు రాసిన లేఖ బయటపడిన నాటి నుండి కవిత తెలంగాణ భవన్ గడప తొక్కలేదు. అంతేకాదు, కేసీఆర్ నుండి కూడా ఎలాంటి ఆహ్వానం రాలేదు. చివరకు ఫాంహౌస్ నుండి కాళేశ్వరం కమిషన్ ఎదుటకు కేసీఆర్ బయలుదేరే సమయంలో కూడా కవిత దూరం దూరంగానే తండ్రిని ఫాలో అవ్వడం, మీడియాకు రిలీజ్ చేసిన దృశ్యాల్లో కనిపించడం విశేషం. అయితే అక్కడ ఏం జరిగిందన్నది మనం చెప్పలేం కానీ, రాజకీయ చతురుడైన కేసీఆర్ మీడియా ముందు ఏం చేసినా దానికి ఒక లెక్క ఉంటుందని, మీడియా ముందు ఎవరితో మాట్లాడినా, భుజం మీద చేయి వేసినా కూడా ఒక లెక్క ఉంటుందన్న విషయం గులాబీ పార్టీలో అందరికీ తెలిసిన విషయమే. అలాంటిది సొంత కూతురు, పార్టీలో సీనియర్ మహిళా నేత అయిన కవిత దూరంగా ఉండటం, కేసీఆర్ కూడా దూరంగా ఉన్నట్లు కనిపించడం కొట్టిపారేసే విషయం ఏమీ కాదు.ఇదిలా ఉంటే, కవిత ఇప్పటి వరకు చేపట్టిన అన్ని కార్యక్రమాల్లో గులాబీ కండువా ఎక్కడా వేసుకోకపోవడం, బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ ఈ కార్యక్రమాలకు హాజరుకాకపోవడం గమనించాల్సిన మరో విషయం. కేసీఆర్ కోసం ఇందిరా పార్కు వద్ద చేసిన ధర్నాలోనూ తన సొంత సంస్థ అయిన తెలంగాణ జాగృతి కండువా కప్పుకొని పాల్గొన్నారు. ఆ తర్వాత బీసీ ఉద్యమంలోనూ తన కండువాతో పాటు, బీసీ ఉద్యమానికి సూచిక అయిన నీలి రంగు కండువా కప్పుకున్నారు. ఇక తాజాగా హెచ్ఎంఎస్ కార్మిక సంఘం నేతలతో జరిగిన సమావేశంలోనూ హెచ్ఎంఎస్ కండువా కప్పుకొని మీడియా ముందు కనిపించడం కూడా రాజకీయ సందేశంగానే చెప్పుకోవాలి. ఈ పరిణామాలన్నీ గమనిస్తే కవిత గులాబీ కండువాను దూరం పెట్టిందని తెలుస్తోంది.ఇక తాజా విషయానికి వస్తే, బీఆర్ఎస్ పార్టీ తనను ఒంటరి చేస్తోందని చెబుతున్న కవిత అందుకు తగ్గట్టుగా తన రాజకీయం ఏంటో చూపిస్తున్నట్లుంది. తెలంగాణలో సింగరేణి కార్మికుల ప్రభావం ఎక్కువే. చాలా నియోజకవర్గాల్లో వీరి ప్రభావం కనిపిస్తుంది. బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘమైన తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘానికి కవిత గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నారు. ఇటీవలి ఎన్నికల్లో ఓటమి తర్వాత టీజీబీకేఎస్ పదవి నుండి కవితను తప్పించారు. ఆ స్థానంలో కొద్ది రోజుల క్రితమే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను పార్టీ నియమించింది. ఈ పరిణామానికి కవిత కూడా దూకుడుగా స్పందిస్తుండటం చూస్తే ఢీ అంటే ఢీ అని బీఆర్ఎస్ కు సవాల్ విసురుతున్నట్లు కనిపిస్తుంది. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకునే కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి సంస్థకు అనుబంధంగా కార్మిక విభాగాన్ని పటిష్టం చేశారు. కొత్త శాఖలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, ఏ పార్టీతో సంబంధం లేని హెచ్ఎంఎస్ కార్మిక సంఘంతో భేటీ అయి వారితో కలిసి పని చేయనున్నట్లు ప్రకటించారు. ఇది చూస్తుంటే రానున్న రోజుల్లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగితే సింగరేణితో సహా ఆయా పారిశ్రామిక సంస్థల్లో బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘాల ఓటమికి కవిత పని చేయాల్సి ఉంటుందనడంలో సందేహం లేదు. ఇదే జరిగితే బీఆర్ఎస్ తో కవిత అమీ తుమీ తేల్చుకునేందుకు సిద్ధపడినట్లే. ఈ పరిణామాలు రానున్న రోజుల్లో బీఆర్ఎస్ లో ఎలాంటి రాజకీయ మార్పులు తెస్తాయో వేచి చూడాల్సిందే.బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీగా ఉంటూ, పార్టీ అనుబంధ కార్మిక సంఘాలు ఉన్నా, మరో పోటీ కార్మిక సంఘంతో కవిత చేతులు కలపడం అనేది పార్టీ లక్ష్మణ రేఖ దాటినట్లేనని బీఆర్ఎస్ సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇది రాజకీయంగా బీఆర్ఎస్ ను బలహీనపరిచే చర్యగా అభివర్ణిస్తున్నారు. పార్టీని కాదని కవిత చేసిన ధర్నాలు ఒక ఎత్తయితే, మరో కార్మిక సంఘంతో కలిసి పని చేస్తానని చెప్పడం మరో ఎత్తు. ఇది నేరుగా పార్టీకి సవాల్ విసిరినట్లే అని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ చర్యల ద్వారా తాను బలమైన నాయకురాలిని అన్న సంకేతాన్ని పార్టీ అధినేత కేసీఆర్‌కు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పంపుతున్నట్లు అభిప్రాయపడుతున్నారు.అయితే ఇప్పటి దాకా అటు కేసీఆర్ కానీ, కేటీఆర్ కానీ ఎలాంటి వ్యాఖ్యలు చేయకపోవడం, కవితపై క్రమశిక్షణ చర్యలు చేపట్టకపోవడం లేదా ఈ అసమ్మతిని తగ్గించేలా పిలిచి మాట్లాడకపోవడం అనేది వ్యూహమా లేక ఇది దీర్ఘకాలికంగా పార్టీకి నష్టం చేస్తుందా అన్నది మాత్రం వేచి చూడాలి.

# గిరిజనులకు అంబేద్కర్ వర్సిటీ ఉచిత విద్య...

**హైదరాబాద్ :** కొంత మంది ఉన్నత చదువులు చదివి.. పెద్ద ఉద్యోగం చేయాలనే ఆశతో ఉంటారు. కానీ దానికి తగ్గట్లు ఆర్థిక స్థోమత, కుటుంబ పరిస్థితులు అనుకూలించక పోవడంతో మధ్యలో తమ చదువులు ఆపేసి ఏదో ఒక ఉద్యోగం చేస్తుంటారు. ఇక మహిళలకు అయితే పెళ్లి చేసి.. తమ బాధ్యతలను తీర్చుకుంటారు చాలా మంది తల్లిదండ్రులు. కానీ.. వారికి ఇంకా చదవాలనే కోరిక మాత్రం అలానే ఉండిపోతుంది. అలాంటి వారి కోసం ఓపెన్ విద్య అనేది ఒక వరంలాంటిది. ముఖ్యంగా తెలంగాణలో డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇలాంటి వారి ఎందరో కలలను నెరవేర్చింది. మధ్యలో చదువు ఆపేసిన వారికి.. ఉద్యోగం చేస్తూ చదువుకోవాలనుకునే వారికి వారి కోరికలను తీర్చింది.కొంతమంది ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొందాలని ఆశపడతారు. అయితే ఆర్థిక, కుటుంబ పరిస్థితులు అనుకూలించకపోవడం వల్ల చాలా మంది తమ చదువులను మధ్యలోనే ఆపేస్తుంటారు. అలాంటి వారిలో మహిళలు, మారుమూల ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఉంటారు. ఇలా చదువుకు దూరమైన వారికి, ఉద్యోగం చేస్తూనే చదువుకోవాలనుకునే వారికి డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ యూనివర్సిటీ ప్రతి సంవత్సరం డిగ్రీ, పీజీ, డిప్లొమా వంటి అనేక కోర్సులకు అడ్మిషన్లు ప్రకటిస్తుంది. ఇప్పుడు.. ఒక కొత్త నిర్ణయంతో ఈ యూనివర్సిటీ మరింత మందికి చేరువ కానుంది.డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఆదివాసీ విద్యార్థులకు ఉచిత విద్య అందించనున్నట్లు ప్రకటించింది. యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ఈ విషయాన్ని వెల్లడించారు. యూనివర్సిటీ గడిచిన నాలుగు దశాబ్దాలుగా లక్షలాది మందికి ఉన్నత విద్య అందించినా, ఇంకా కొన్ని వర్గాల ప్రజలు చదువుకు దూరంగా ఉన్నారని, అందులో ముఖ్యంగా ఆదివాసీ తెగలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ సమస్యను గుర్తించిన యూనివర్సిటీ, వారికి ఉన్నత విద్యను అందించాలని నిర్ణయించుకుంది.యూనివర్సిటీ నినాదం "ఇటబీఇజీబితినీని జీబి ఎనీబీతీ టనీనీతీబబివజూ"కు అనుగుణంగా, మారుమూల ప్రాంతాల్లో కూడా స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసినప్పటికీ.. ఆదివాసీలకు ఇంకా పూర్తిస్థాయిలో చేరువ కాలేకపోయామని యూనివర్సిటీ అధికారులు గుర్తించారు. అందుకే వారికి ఆర్థిక భారం లేకుండా, చదువుకు కావలసిన వనరులు అందించడానికి ఈ ప్రణాళికను రూపొందించారు.ఈ పథకం ప్రకారం.. ఆదివాసీ విద్యార్థులు ఎటువంటి బోధనా రుసుముచెల్లించాల్సిన అవసరం లేదు. కేవలం రూ.500 నామమాత్రపు అడ్మిషన్ ఫీజుతో వారు డిగ్రీ కోర్సుల్లో చేరవచ్చు. అంతేకాకుండా వారికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందిస్తారు. వసూలు చేసే ఆ డబ్బులు కూడా పుస్తకాల కోసమే అని తెలిపారు. రాష్ట్రంలోని గోండు, కోయ, చెంచు వంటి తెగలకు చెందిన విద్యార్థులకు ఈ పథకం అండగా నిలుస్తుంది. రాబోయే ఐదేళ్లలో కనీసం వెయ్యి మంది ఆదివాసీ విద్యార్థులను పట్టభద్రులుగా చూడాలని యూనివర్సిటీ లక్ష్యంగా పెట్టుకుంది.

# రియల్ డీలా!

-మొదటిపేజీ తరువాయి

రూ.2,157.60 కోట్ల ఆదాయం సమకూరింది. 2024 జనవరి నుంచి జూలై ఆఖరి వరకు 1,50,247 రిజిస్ట్రేషన్లు కాగా, వీటి ద్వారా రూ. 2,481.58 కోట్లు రాగా.. తాజాగా ఏడు నెలల్లో 1,47,236 డాక్యుమెంట్ల ద్వారా రూ.2,518. 98 కోట్లు వచ్చాయి. గత ఏడాది తొలి ఏడు నెలలతో పోలిస్తే ఈసారి ఆస్తుల రిజిస్ట్రేషన్ల సంఖ్య భారీగా తగ్గినప్పటికీ ఆదాయం పెరగడం కొసమెరుపు.

**కోవిడ్ సంక్షోభం తర్వాత**

కోవిడ్ సంక్షోభం తర్వాత రియల్ భూం ఒక్కసారిగా ఆకాశాన్నంటింది. నగరానికి ఆనుకుని ఉన్న కోకాపేట, నార్సింగి, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, శంకర్‌పల్లి, మొయినాబాద్, రాజేంద్రనగర్, శంషాబాద్, సరూర్‌నగర్, ఎల్బీనగర్, పెద్ద అంబర్‌పేట్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మణికొండ, తుక్కుగూడ, ఆది బట్ల, కొత్తూరు, మహేశ్వరం తదితర ప్రాంతాల్లో ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. కోకాపేటలో ఎకరం ఏకంగా రూ.100 కోట్లకుపైగా పలికింది. ఓఆర్ఆర్‌కు అటు ఇటుగా కొత్తగా అనేక గేటెడ్ కమ్యూనిటీలు, విల్లా ప్రాజెక్టులు, హైరేంజ్ అపార్ట్‌మెంట్లు వెలిశాయి. వీటిలోని ప్లాట్లు, ఇళ్లు, ఖాళీ స్థలాలు కొనుగోలు చేసేందుకు నగర వాసులే కాకుండా దేశవిదేశాల్లో స్థిరపడిన ఎన్ఆర్ఐలు, బహుళ జాతి కంపెనీలు ఆసక్తి చూపాయి. ఫలితంగా రోజుకు సగటున 750 నుంచి 1000 ఆస్తుల రిజిస్ట్రేషన్లు జరిగేవి. రిజిస్ట్రేషన్ చార్జీల రూపంలో ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం సమకూరేది.

**రోడ్డున పడ్డ కమీషన్ ఏజెంట్లు**

అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక సంక్షోభానికి తోడు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలో వెలసిన అక్రమ నిర్మాణాల కూల్చివేతలతో ఆస్తుల అమ్మకాలు మందగించాయి. రిజిస్ట్రేషన్ల సంఖ్య గణనీయంగా తగ్గి ఆ శాఖ ద్వారా ప్రభుత్వానికి సమకూరాల్సిన ఆదాయం ఆశించిన స్థాయిలో రావడం లేదు. భవిష్యత్తుపై ఆశతో భూములపై భారీగా పెట్టుబడి పెట్టిన చిరు వ్యాపారులు తమ వెంచర్లలోని ఖాళీ స్థలాలు అమ్ముడుపోక ఆర్థికంగా చితికిపోతున్నారు. అప్పటి వరకు రియాల్టీపై ఆధారపడిన కమీషన్ ఏజెంట్లు ప్రస్తుతం విలవిల్లాడిపోతున్నారు. ఒకప్పుడు ఖరీదైన కార్లు, విలాసవంతమైన జీవితాన్ని గడిపిన వారు ప్రస్తుతం రోజువారీ ఖర్చుల కోసం తమ వద్ద ఉన్న ఆస్తులు, బంగారు ఆభరణాలు బ్యాంకుల్లో తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి తలెత్తింది. ఉపాధి లేకపోవడంతో కొంతమంది ప్రత్యామ్నాయ మార్గం ఎంచుకోగా, మరికొంత మంది జీవితాలు రోడ్డునపడ్డాయి.

## 6 గ్యారంటీలతో దిగజారిన ఆర్థిక వ్యవస్థ

-మొదటిపేజీ తరువాయి

బడ్జెట్ చూపించారు. కానీ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం ముగిసే సమయానికి తెలంగాణకు ?10,583 కోట్ల ఆదాయ లోటు వచ్చింది. ఈ ప్రభుత్వం ఇప్పటికే రూ.20,266 కోట్లు అప్పుగా తీసుకుంది. ఇది వార్షిక లక్ష్యంలో 37.5 శాతం. మరోవైపు రాష్ట్రంలో పన్నేతర ఆదాయాలు తీవ్రమైన తగ్గుదలను సూచిస్తున్నాయి. రూ.2,26,720 కోట్ల బడ్జెట్‌లో కేవలం 3.37 శాతం మాత్రమే ఆదాయాన్ని సాధించారు. ఒక కొత్త రోడ్డు వేయకుండా, ఒక కొత్త ప్రాజెక్ట్ ప్రారంభించకుండా, విద్యార్థులకు మంచి భోజనం ఇవ్వకుండానే ఈ ప్రభుత్వం ఏకంగా రూ.20,266 కోట్లు ఖర్చు చేసింది. ఈ ఖర్చు చేసిన డబ్బు ఎక్కడికి పోతోంది? ఆర్థిక వ్యవస్థ ఈ విధంగా కుప్పకూలిపోవడానికి కారణం ఏంటి? తెలంగాణ ఆర్థిక వ్యవస్థ గాడిన పడిందని, గొప్పలు చెప్పిన కాంగ్రెస్ నేతలు ఈ పరిస్థితిని ఎలా వివరించగలరు?. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు దీనికి వారి వద్ద ఉన్న పరిష్కారం ఏంటో స్పష్టంగా చెప్పగలరా?' అని కేటీఆర్ తెలంగాణ ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ నేతలను సూటిగా ప్రశ్నించారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనపై కేటీఆర్ పలుమార్లు విమర్శలు గుప్పించారు. ఢిల్లీకి నోట్ల మూటలు మోసేందుకు పదే పదే ఢిల్లీకి వెళ్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రాజెక్టులు చేపట్టకుండా, రైతులు, మహిళలకు హామీలు అమలు చేయకుండా పైసలు ఎక్కడికి పోతున్నాయి అని కేటీఆర్ ప్రశ్నించారు.

## దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

-మొదటిపేజీ తరువాయి

ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా నిర్ణయించారు. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈ సందర్భంగా పార్టీ కీలక నేతలకు అధినేత కేసీఆర్ స్పష్టమైన సూచన ఇచ్చినట్లు సమాచారం. రూ. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 15 నెలల పాటు విచారించిన ఈ కమిషన్.. ఇటీవల ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అంతా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కీలకమని స్పష్టం చేసినట్లు కథనాలు వెల్లువెత్తాయి. దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా దోషులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దీంతో ఈ అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం.. ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కేటీఆర్‌తోపాటు పలువురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కోర్టు తీర్పుపై సంతృప్తి చెందని ఆ పార్టీ నేతలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారని సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు ఒక ప్రచారం అయితే ఉధృతంగా సాగుతోంది. ఈ ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఖండించింది.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి

-మొదటిపేజీ తరువాయి

ఆ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల నియామకాలు త్వరగా చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జనహిత పాదయాత్రలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలపై నేతలు చర్చించినట్లు సమాచారం.

## రెండు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు

**నిజామాబాద్ :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు ఆదేశించడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు ముమ్మరం చేసింది. రెండు విడతల్లో సర్పంచ్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అధికారులు సిద్ధమవుతున్నారు. నిజామాబాద్ జిల్లాలో రెండు రెవెన్యూ డివిజన్లకు ఒక విడత, బోధన్‌కు మరో విడత పోలింగ్ జరిగే అవకాశం ఉంది. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ పెట్టెలు, బ్యాలెట్ పేపర్లను సిద్ధం చేశారు. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది.తెలంగాణలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. స్థానిక సంస్థల పదవీకాలం పూర్తయ్యి దగ్గరదగ్గర ఏడాదిన్నర కావొస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎన్నికల నిర్వహించలేదు. ఈ అంశంపై కొందరు హైకోర్టును ఆశ్రయించడంతో.. సెప్టెంబర్ 30 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎన్నికల నిర్వహణ తప్పనిసరి అయ్యిందిఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం ఎలక్షన్ నిర్వహణకు సర్వం సిద్ధం చేసి రెడీగా ఉంది. నోటిఫికేషన్ రావడమే తరువాయి అంటున్నారు అధికారులు. అయితే త్వరలోనే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరగున్నాయి. ఈ క్రమంలో సర్పంచి ఎన్నికలకు సంబంధించిన ఓ వార్త వినిపిస్తోంది. రెండు విడతల్లో సర్పంచి ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు రెడీ అవుతున్నారని తెలుస్తోంది. ఆ వివరాలు..రాష్ట్ర ఎన్నికల సంఘం సర్పంచ్ ఎన్నికల గురించి కీలక ప్రకటన చేసింది. గతంలో అనగా 2019 సర్పంచ్ ఎన్నికలు రెవెన్యూ డివిజన్ల వారీగా మూడు విడతలుగా జరిగేవి. కానీ ఈసారి రెండు విడతల్లోనే పూర్తి చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది.

# సంపాదకీయం

## అంతరిక్ష రంగంలో భారత్ నేపథ్యం


“విక్రం సారాభాయ్ ని భారత అంతరిక్ష పరిశోధనా వ్యవస్థకు పితామహుడిగా” అభివర్ణిస్తారు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుత్నిక్‌ను ప్రయోగించి నపుడు శాటిలైట్ యొక్క ఆవశ్యకతను అప్పటి ప్రధాన మంత్రి అయిన నెహ్రూకు వివరించి, 1962లో, భారత అణుశక్తి వ్యవస్థ పితా మహుడయిన హోమీ భాభా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్‌ను ఏర్పరచాడు విక్రం సారాభాయ్. కేరళలో త్రివేండ్రం వద్ద తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్ నెలకొల్పి అమెరికా, రష్యాల నుండి దిగుమతి చేసుకున్న రాకెట్లను ప్రయోగిస్తూ ఉపరి తలాన్ని అధ్యయం చేయడం మొదలు పెట్టారు. అనతికాలంలోనే భారతదేశం స్వదేశీయంగా పూర్తి స్థాయి రాకెట్లను తయారు చేసి, ఉపరితల అధ్యయంలో పురోగతి సాధించింది. ఉపగ్రహాలను తయారు చేయడమే కాకుండా వాటిని ప్రయోగించే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించిన సారాభాయ్, ఉపగ్రహ వాహకనౌక రూపకల్పన మొదలు పెట్టాడు. అలా తయారైనదే సెటిలైట్ లాంచ్ వెహికిల్. ఇస్రో తయారు చేసిన తొలి పూర్తిస్థాయి ఉప గ్రహానికి భారత గణిత, ఖగోళ శాస్త్రవేత్త అయిన “ఆర్యభట్ట” పేరు పెటారు. భారత దేశపు మొట్ట మొదటి ఉపగ్రహం ఆర్యభట్టను 1975 ఏప్రిల్ 19న అప్పటి సోవియట్ యూనియన్ నుండి విజయ వంతంగా ప్రయోగించారు. ఇన్‌శాట్ లేదా భారత జాతీయ ఉపగ్రహ వ్యవస్థ అనేది సమాచారం, వాతావరణం, ప్రసారాలు మొదలయిన బహుళ ప్రయోజనాల కోసం ఇస్రో తయారు చేసిన ఉపగ్రహాల శ్రేణి. 1983లో మొదలయిన ఇన్‌శాట్, ఆసియా, పసిఫిక్ దేశాల్లో అతిపెద్ద ఉపగ్రహాల వ్యవస్థ. ప్రస్తుతం 199 ట్రాన్స్ పాండర్లతో భారతదేశం లోని దాదాపు అన్ని టెలివిజన్, రేడియోలకు మాధ్యమంగా ఉన్న ఈ ఉపగ్రహాలను కర్నాటకలోని హస్సన్, భోపాల్ ల నుండి అనుక్షణం పర్యవేక్షిస్తుంటారు. తద్వారా అంతరిక్ష పరిశోధనల్లో మన దేశం ఎంతో ముందంజలో ఉందని కొనియాడారు. అంతరిక్ష ప్రయోగాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడతారని ప్రశ్నించే వారికి... దీపావళి పండుగ కోసం పటాసులు కాల్చడానికి దాదాపు 600 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తారనేది ఒక అంచనా ఉందని, అయితే మంగళయాన్ ప్రయోగం కోసం ఇస్రో కేవలం వెయ్యి కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి విజయం సాధించడం గొప్ప పరిణామమని ఆయన ధీటైన సమాధానం చెప్పారు. ప్రపంచ దేశాలు చేయలేని సాహసం ఇస్రో చేపట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంగళయాన్ సక్సెస్‌తో భారత్ ప్రపంచ దేశాల సరసన చేరిందని వెల్లడించారు. అంతరిక్ష రంగంలో అధునాతన సామర్థ్యాలు కలిగి ఉన్న కొన్ని దేశాలలో భారత్ ఒకటి. భారత్ లో ప్రతిష్ఠాత్మక ప్రయోగ కేంద్రాలు ఉన్నాయి... 1.తుంబా: కేరళలో తిరువనంత పురం సమీపాన భూ అయస్కాంత రేఖకు దగ్గరలో ఉన్న తుంబాలో 1962లో మొదటి రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని నిర్మించారు. అప్పటి శాస్త్రవేత్తలలో అబ్దుల్ కలాం ఒకరు. మొదట కేవలం రాకెట్ల ప్రయోగ కేంద్రముగా ఉన్న తుంబా నెమ్మదిగా రాకెట్లకు అవసర మయిన ప్రొపెల్లర్లు, ఇంజన్లు తయారు చేసి అమర్చ గలిగి పూర్తిస్థాయి రాకెట్ నిర్మాణ కేంద్రంగా తయారయింది. 2.శ్రీహరి కోట: భారత దేశంలో ఉపగ్రహాల ప్రయోగానికి అత్యంత అనువయిన ప్రదేశ మయిన శ్రీహరికోట నెల్లూరు జిల్లాలో సూళ్ళూరుపేట దగ్గర ఉంది. ఈ అంతరిక్ష కేంద్రం పేరు “సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం”. దీనినే “షార్” అని కూడా పిలుస్తారు. ఇది భారతదేశం లోని ఉపగ్రహ ప్రయోగ కేంద్రం. ఇక్కడనుండి ఎన్నో పి.ఎస్ ఎల్. విబీ జి.ఎస్.ఎల్.వి ఉప గ్రహాలను విజయ వంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం ఇక్కడ రెండు లాంచ్ ప్యాడ్‌లు ఉన్నాయి. ఈ రెండిటి వల్ల ప్రతి ఏడాది 6 శాటిలైట్లను ప్రయోగించే వీలు ఉంది. 3.బలేశ్వర్ ఒరిస్సాలో ఉంది. శ్రీహరికోటలో ఉన్నట్లు ఇక్కడ శాటిలైట్ల ప్రయోగానికి సౌకర్యాలు లేకున్నా, దీనిని ప్రధానంగా క్షిపణులను ప్రయోగించుటకు ఉపయోగిస్తారు. 2005లో రెండవ లాంచి ప్యాడు ఆపరేషను, 2008 లో చంద్రయాన్, 2014లో మంగళ్ యాన్, 2016లో పునర్వినియోగ లాంచి వాహనపు తొలి పరీక్ష, 2016లో ఒకే రాకెట్టుతో 20 ఉపగ్రహాల ప్రయోగం – అప్పటికి ఇది ఇస్రో రికార్డు, 2017లో ఒకే రాకెట్టుతో 104 ఉపగ్రహాల ప్రయోగం – ఇది ప్రపంచ రికార్డు 2017 – జిఎస్‌ఎల్‌వి మార్క్ 3 ప్రయోగం, దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యంత శక్తివంతమైన క్రయోజెనిక్ ఇంజను విజయ వంతమైంది. ప్రసిద్ధమైన ఇస్రో సంస్థ దేశాభివృద్ధి లక్ష్యంగా అంతరిక్ష విజ్ఞానాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఏర్పాటై, ప్రస్తుతం ప్రపంచంలోని అంతరిక్ష రంగ సంస్థల్లో ఒకటిగా పేరొందింది. బెంగుళూరు కేంద్రంగా ఏర్పాటైన ఇస్రో, దేశంలోని వివిధ ప్రదేశాల్లో పరిశోధన, అభివృద్ధి సౌకర్యాలు కలిగి ఉంది. ఇస్రో భారత ప్రభుత్వపు అంతరిక్ష శాఖకు అనుబంధంగా ఉంది. అంతరిక్ష శాఖ ప్రధాన మంత్రి, అంతరిక్ష కమిషన్ అధీనంలో ఉంటుంది. ఇస్రో కింది విభాగాలను, సంస్థలను నిర్వహిస్తుంది. అంతరిక్ష కార్యకలాపాల లోకి ప్రయివేటు రంగాల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచే లక్ష్యంతో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ అంతరిక్ష రంగంలో చాలా కీలకమైన సంస్కరణలకు ఆమోదం తెలిపింది. భారత అంతరిక్ష రంగంలో ప్రైవేటు భాగస్వామ్యం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ నిర్ణయంతో మన అంతరిక్ష విజ్ఞానాన్ని దేశాభివృద్ధికి ఉపయోగించునే సామర్థ్య మరింతగా పెరుగుతుంది. మన అంతరిక్ష రంగం త్వరిత గతిన అభివృద్ధి చెందటమే కాకుండా.. అంతరిక్ష ఆర్థిక వ్యవహారాల్లో భారత్ అంతర్జాతీయంగా కీలక పాత్ర పోషించేందుకు వీలవుతుంది.

# జాతి నిర్మాణానికి యువశక్తి కీలకం




జాతి నిర్మాణం లో యువత పాత్ర చాలా కీలకం అన్నది నిర్వివాదాంశం. సమాజ ప్రగతిలో యువత పాత్ర ప్రాధాన్యాన్ని గుర్తించి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 17 డిసెంబర్ 1999 న ప్రతి ఏటా ఆగస్ట్ 12 వ తేదీన అంతర్జాతీయ యువ జన దినోత్సవాన్ని నిర్వహించాలని తీర్మానించింది. 2000 సంవత్సరం నుంచి ఇది అమలు లోనికి వచ్చి, మొదటి అంతర్జాతీయ యువ దినోత్సవం 2000 ఆగస్టు 12 లో జరిగింది. ఐక్యరాజ్యసమితి యువత కోసం చేపట్టిన ప్రపంచ కార్యాచరణ కార్యక్రమం పట్ల యువతకు అవగాహన కలిగించేందుకు అంతర్జాతీయ యువ దినోత్సవాన్ని ప్రకటించింది. ఈ దినోత్సవమును జరుపుకోవడం వలన యువత దృష్టిని ఆకర్షించడం ద్వారా ప్రయోజనం చేకూరుతుంది. సాంస్కృతిక, చట్టపరమైన సమస్యల ద్వారా అపాయంలో చిక్కుకున్న జనాభాకు ఇటువంటి దినోత్సవాల అవసరం ఉంది. నేటి యువతే రేపటి భవిత అంటారు. యువతకు గల శక్తి అంతులేనిది, అపారమైనది. దేశ ఉన్నతికి, ఔన్నత్యానికి ఈ శక్తిని ఫణంగా పెడితే అన్నీ తిరుగులేని విజయాలే ఉంటాయి. వారి విజయాలు వ్యక్తిగతం మాత్రమే కాదు, సామాజికమైనవి. తద్వారా జాతీయం, అంతర్జాతీయం అయినవి. ఈ శక్తి ఎప్పుడూ అనుకూల పథం లో సాగాల్సి ఉంది. యువ శక్తి దేశానికి ఎంత మేలు చేస్తుందో .. గతి తప్పితే అంతకు రెట్టింపు కీడుచేస్తుంది . నేటి తరానికి బాధ్యతలు గుర్తు చేసేందుకు , యువతకు గల శక్తిని చాటి చెప్పేందుకు గాను గత 22 ఏళ్లుగా అంతర్జాతీయ యువజనోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా యువత సమస్యలను పరిష్కరించేందుకు, యువత దృష్టిని ఆకర్షించేందుకు ప్రభుత్వాలకు ఇది ఒక అవకాశం. యువత సామాజిక స్పృహ కలిగి ఉండాలి. యువత మద్యపానం, దూమపానం, మాదకద్రవ్యాలు వంటి దురలవాట్లకు బానిసలు కాకుండా ఉండాలి . ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి , గ్రామాభివృద్ధికి కృషి చేయాలి , యువత ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోవాలి. అంతర్జాతీయ యువ దినోత్సవం గౌరవార్థం కన్సర్ట్స్, వర్క్‌షాప్ లు, సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలను జాతీయ, స్థానిక ప్రభుత్వ అధికారులు, యువజన సంస్థలు పాల్గొని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. 50 శాతం యువత నేడు ఉద్యోగాల కోసం ఆన్ లైన్ ద్వారా అన్వేషించడం చూస్తే ఉద్యోగ వేట తీరుతెన్నులూ మారిపోతున్నాయని తేలుతోంది. అంతేకాదు, రోజూ రవాణా రద్దీలో ఇరుక్కునే కన్నా ఇంటి నుంచి ఆన్‌లైన్‌లో పనిచేయడానికి ఇష్ట పడుతున్నారు. ఐటీ విప్లవం వల్ల కంపెనీలూ దీన్ని నెమ్మదిగా ప్రోత్సహిస్తున్నాయి. పని వేళలను మార్చుకునే సౌలభ్యాన్నీ ఇస్తున్నాయి. భారత్‌లో ఇప్పటికే 43 శాతం ఉద్యోగులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుంటున్నారని ఒక సర్వే తెలిపింది. అదే సమయంలో తమకు ఇష్టమైన ఉద్యోగాలను, వేతనాలను పొందగలమనే నమ్మకం యువతలో ఉండటం లేదనీ స్వయంగా రిజర్వు బ్యాంకు అధ్యయనం తెలిపింది. అందుకే భారత్‌లో సంభవిస్తున్నది– ఉపాధి రహిత అభివృద్ధి అని రాజకీయ పార్టీలు విమర్శిస్తున్నాయి. ఈ పరిస్థితిలో యువత ఉద్యోగాన్వేషణ కన్నా సొంత వ్యాపారాలు పెట్టుకోవడం మేలని భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వారి ఆకాంక్షలకు దన్నుగా వివిధ పథకాలతో ముందుకు వస్తున్నది. వారు ఉద్యోగ వ్యాపారాల్లో రాణించడానికి కావలసిన నైపుణ్యాలను అందించడానికి స్కిల్ ఇండియా కార్యక్రమాన్ని ప్రకటించింది. కానీ, ఈ పథకాలు ఆచరణలో ఆశించిన ఫలితాలను ఇవ్వలేక పోతున్నాయి. నైపుణ్యాలను తాజా పరచుకోవడానికి, కొత్త నైపుణ్యాలను అలవరచు కోవడానికి, ఈ సహస్రాబ్ది యువత కృషి చేయకతప్పదు. అందుకు అవసరమైన వసతులను అమర్చడం తమ బాధ్యత అని ప్రభుత్వం, కార్పొరేట్ రంగం, విద్యా వ్యవస్థలు గుర్తించి కార్యోన్ముఖం కావాలి. రేపటి ప్రపంచంలో రాణించడానికి తగు నైపుణ్యాలను అలవరచుకోవాలి. కాలంతోపాటు తామూ మారుతూ సమయస్ఫూర్తితో అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఉదాహరణకు ఆటోమేషన్, ఏఐ వల్ల ఐటీ రంగంలో ఉద్యోగాలు తగ్గడంతో ఇంజినీరింగ్, సైన్స్ పట్టభద్రులు డిజిటల్ మార్కెటింగ్ వంటి కొత్తదారులు వెతుక్కుంటున్నారు. సిబ్బంది అంతా ఒకే కార్యాలయంలో లేక కారా?నాలో కలిసి పనిచేసే రోజులు పోతున్నాయి. మేనేజర్ ఒకచోట ఉండి, వేర్వేరు ప్రాంతాల్లోని సిబ్బందితో పనిచేయించే రోజులు వచ్చాయి. సామాజిక మాధ్యమాల్లో, స్మార్ట్ ఫోన్లలో మాటామంతీ జరపడంలో ఆరితేరిన నేటి తరం, ఈ తరహా రిమోట్ నిర్వహణలో సులువుగా ఇమిడి పోగలుగుతుంది. ఆశలు, ఆశయాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను గుర్తించి, వాటిని అధిగమించడానికి ఆచరణీయ ప్రణాళికలను చేపట్టడం ప్రభుత్వ విధి. కార్పొరేట్ రంగం కూడా యువ సిబ్బంది ఉద్యోగంలో, జీవితంలో విజేతలుగా ఎదగడానికి తోడ్పడే నిర్వహణ విధానాలను అనుసరించాలి. 21వ శతాబ్దంలో విజయ సాధన అంత తేలిక కాదని యువతరం అనుభవంలో తెలిసి వస్తున్నది. నేడు జీవితంలో రాణించాలంటే ఐఐటీ, ఐఐఎంల వంటి ఉత్కృష్ట విద్యా సంస్థల్లో పట్టభద్రులవక తప్పదనే భావన నెలకొంది. రేపటి కృత్రిమ మేధ యుగంలో భారత్ తరహా బట్టీ చదువులకు స్థానం ఉండదు. అలాంటి చదువులతో చేసే ఆనవాయితీ పనులను మనుషులకన్నా యంత్రాలే అత్యంత సమర్థంగా చేయ గలుగుతాయి. నాలుగో పారిశ్రామిక విప్లవానికి సృజనశీల విద్య చోదకశక్తి కానుంది. ఆ విప్లవంలో అగ్రగాములుగా ఎదగాలంటే అభ్యాస, ఆచరణలను అత్యుత్తమంగా మేళవించాలి. అటువంటి ఉత్తమ గుణ సమ్మేళనం జర్మనీ, ఫిన్లాండ్ వంటి దేశాల విద్యా విధానాల్లో కనిపిస్తున్నది. వాటి నుంచి ఇతర దేశాలు నేర్చుకోవలసింది ఎంతో ఉంది. మొక్కుబడి చదువులు, బట్టీయం చదువులకు మున్ముందు స్థానం ఉండదు. ఈ వాస్తవాన్ని గుర్తెరిగి విద్యార్థులు చొరవ, సృజన శీలతలను ఇనుమడింప జేసుకోవాలి. వారికి కావలసిన ప్రాతిపదికను తల్లిదండ్రులు, గురువులు, పాలకులు ఏర్పరచాలి. ఆ పని చేసినప్పుడు మాత్రమే యువతరం భారత సామాజిక, ఆర్థికాభివృద్ధికి మూలస్తంభాలుగా నిలబడగలుగుతుంది!

# గ్రంథపఠనమే మేధోవికాస సాధనం



పుస్తకం విజ్ఞాన భాండాగారం. పుస్తకం హస్తభూషనమే కాదు మస్తిష్క వికాస సాధనం. సరస్వతి కొలువైన దేవాలయం గ్రంధాలయమే. విజ్ఞాన సమపార్జనకు మూల సూత్రం పుస్తక పొఠనం. జ్ఞాన వితరణ మాధ్యమం గ్రంథం. పుస్తకాన్ని నమ్మిన వాడు మహాజ్ఞాని అవుతాడు. పుస్తకాన్ని, గ్రంధాలయాన్ని వ్యతిరేకించిన వాడు అపర అజ్ఞాని. ఒక పుస్తకం వేల మెదళ్లను వెలిగించే జ్ఞానదీపం. గ్రంధాలయ దర్శనంతో మనో విస్తృతి విస్తరిస్తుంది. గ్రంధాలయ ప్రాధాన్యాన్ని గుర్తించిన ఎస్ ఆర్ రంగనాథన్ భారతదేశంలో లైబ్రరీ సైన్స్ పితామహుడిగా విశిష్ట సేవలందించారు. లైబ్రేరిన్‌గానే కాకుండా విద్యావేత్తగా పలు రచనలు చేసి రంగనాథన్ గ్రంథాలయోద్యమంలో ప్రధాన భూమికను నిర్వహించారు. 12 ఆగస్టు 1892న తమిళనాడులోని మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబంలో సీతామహాలక్ష్మి – రామామృత అయ్యర్ దంపతులకు జన్మించిన శియాలీ రామామృత రంగనాథన్ తన జీవితాన్ని రచనలకు, గ్రంథాలయాల స్థాపనకు కృషి చేసి 27 సెప్టెంబర్ 1972న మైసూర్‌లో తుదిశ్వాస విడిచారు. చదువుల్లో రాణిస్తూ బి ఎ, ఎంఎ (మ్యాథ్స్) పూర్తి చేసిన రంగనాథన్ ఇంగ్లాండ్‌లో లైబ్రరీ సైన్స్ చదివారు. కళాశాల లెక్చరర్‌గా, పలు యూనివర్సిటీల్లో లైబ్రేరియన్‌గా విశిష్ట సేవలందించారు. రచయితగా “ఫైవ్ లాస్ ఆఫ్ లైబ్రరీ సైన్స్” అనే పుస్తకంతో పాటు పలు పుస్తకాలు రచించారు. ఆయన పుట్టిన రోజు 12 ఆగస్టును “జాతీయ గ్రంథాలయ దినోత్సవం” జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. రంగనాథన్ ప్రేరణతో దేశవ్యాప్తంగా గ్రంధాలయ నిర్వహించుట ఆనవాయితీగా మారింది. 1927లో మద్రాస్ గ్రంథాలయ సంఘాన్ని స్థాపించడానికి విశేష కృషి చేశారు. డిజిటల్ అంతర్జాల వలలో విశ్వమే కుగ్రామం అయ్యింది. అరచేతిలో స్మార్ట్ వైకుంఠం తిష్ట వేసింది. గూగులమ్మ ఒడిలో పుస్తకాలు దాక్కుంటున్నాయి. బుక్ కల్చర్ మాయమై లుక్ కల్చర్ ప్రత్యక్షం అవుతున్నది. గ్రంధాలయాలు అనాధలు అయిపోతున్నాయి. పుస్తకాలు నిరాదరణతో చిన్నబోతున్నాయి. చందమామ కథలు, బాలమిత్ర చతురతలు అంతరించాయి. బామ్మ ఒడికి దూరమై గూగులమ్మ పంచన చేరుతున్నారు యువత. పిల్లలతో పాటు పెద్దలు సహితం పుస్తకపఠనాన్ని త్యాగం చేసి చరవాణి/ల్యాప్‌టాప్/ట్యాబ్‌లతో స్నేహం చేస్తున్న విచిత్ర ఏఐ యుగం నడుస్తున్నది. విశ్వ మానవాళిని పుస్చక పఠనం వైపు ఆకర్షించడానికి, గ్రంధాలయాల ప్రాధాన్యాలను ఏకరువు పెట్టడానికి గ్రంధాలయ వారోత్సవాలను వైభవంగా నిర్వహించడం సముచితంగా ఉన్నది. ఈ దినోత్సవాల్లో భాగంగా పుస్తక పఠన ప్రయోజనాలు, రచయితలను గుర్తించడం, పుస్తక పఠనాన్ని నమ్మి ఉన్నత స్థితులకు ఎదిగిన మేధావులను సన్మానించుకోవడం, పుస్తక పఠనమే ప్రధాన అంశంగా విద్యాలయాల్లో పోటీలను నిర్వహించడం, పుస్తకాల విక్రయశాలల సందర్శన, పుస్తక ప్రదర్శనల నిర్వహణ, పుస్తకాలు కొని వ్యక్తిగత లైబ్రరీలను నెలకొల్పడం, పిల్లలచేత నీతి కథల పుస్తకాలను చదివించడం, పఠనాసక్తి కలిగిన యువతకు ప్రోత్సాహకాలు బహిష్కరించడం లాంటి పలు కార్యక్రమాలను ఈ వారోత్సవాల్లో నిర్వహించవచ్చు. ఒకసారి పుస్తక పఠన సాగర ఈతను ప్రారంభిస్తే, విషయ పరిజ్ఞాన తీరాలకు చేరుతూ విజేతలుగా నిలవడానికి ప్రయత్నించాలి. పాఠ్యాంశాలతో పాటు జనరల్ నాలెడ్జ్ పెంచగల ఇతర పుస్తకాలు, మ్యాగజీన్స్, పత్రికలు నిత్యం చదవడం అలవాటు చేసుకోవాలి. పుస్తకాన్ని చదివిన వారిని జ్ఞాన సరస్వతి దీవిస్తూ, ఉజ్వల భవిష్యత్తు, సమాజ గుర్తింపులను అందజేస్తుంది. పుస్తక పఠన అభిరుచితో ఓపిక, జ్ఞాన సంపన్నత, ఏకాగ్రత, విద్యావంతులుగా ఎదగడం, మేధో వికాసం ఫలించడం సహజంగానే జరుగుతుంది. పుస్తక పఠనం మెదడుకు వ్యాయామంగా పని చేసి చురుకుగా మార్చుతుంది. పుస్తక ఫలవంతమైన ఓ ఉత్సవంగా వర్ధిల్లుతుంది. పఠనం భారం కాదు, పరమానంద భరితం. పుస్తకాలను ప్రేమించిన వారిని ప్రపంచం అక్కున చేర్చుకుంటుంది. పుసేతక పఠనాన్ని బాల్యం నుంచే అలవాటు చేయాలని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలి. కత్తిని పదును చేయడానికి ఆకురాయి కావాలి. మెదడు చురుకుదనం పెంచడానికి పుస్తక పఠనం తోడవ్వాలి. పుస్తక పఠనంతో విషయ పరిజ్ఞానం, పారిభాషిక పదకోశం, ఆత్మవిశ్వాసం, లోకజ్ఞానం, శాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్య వికాసనం, జనరల్ నాలెడ్జ్, ఆకర్షనీయ వేతనం, సమాజంలో ఉన్నత స్థానం, కుటుంబ సంక్షేమం/అభివృద్ధి, పేరు ప్రఖ్యాతులు పెరుగుతాయి. నేటి ఆధునిక యువత గ్రంధాలయ దర్శనంచేస్తూ గ్రంధ పఠన ప్రపంచంలో మునిగి, జ్ఞాన సాగరం ఈది, ఎవరెస్టు శిఖరమంత ఎదిగి, రేపటి విజ్ఞాన వివేకవంతుల సమాజ స్థాపనకు బాటలు వేసి భవిష్యత్తుకు బాధ్యత కలిగిన విజ్ఞానవంతులను దేశానికి అందజేద్దాం, పుస్తకాన్ని నిత్య నేస్తంగా అక్కున చేర్చుకుందాం.

# నులిపురుగుల నివారణకు మందుల పంపిణీ చేసిన ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి





**ఉప్పల్,ఆగస్టు11 (సూర్యరేఖ)** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1-19పిల్లలకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఉప్పల్‌లో కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. సోమవారం ఉప్పల్‌లోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మాత్రలను రజితాపరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు.జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పరాన్నజీవుల ఇన్ఫెక్షన్ రేటును తగ్గించవచ్చని ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్‌రెడ్డి తెలిపారు.పేగు పురుగుల నిర్మూలన చేయవచ్చన్నారు.జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని 1-19 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలకు పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తున్నట్టుగా చెప్పారు.ప్రతి బిడ్డను నులిపురుగుల రహితంగా తీర్చిదిద్దాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు వనమాల, పాఠశాల హెచ్ఎం.హ్యారిసింగ్ రాథోడ్,ఈగ ఆంజనేయులు ముదిరాజ్,సల్ల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల దేవిరెడ్డి ప్రేమ్,దూద భాస్కర్,విజయ్ అన్వర్ మహంకాళి రాజు,విజయ్ కుమార్ బాకారం అరుణ్,రంగుల శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# సత్యానగర్ లో డ్రైనేజీ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తా





## రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు

**ఉప్పల్,ఆగస్టు11(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్‌లోని సత్యానగర్ ప్రాంతంలో డ్రైనేజీ సమస్య ఉందని స్థానికులు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావును కలిసి సమస్యను పరిష్కరించాలని కోరారు.వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో కలిసి సోమవారం సత్యానగర్,శ్రీనగర్ కాలనీ భవానినగర్ లలో పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...సత్యానగర్‌లో డ్రైనేజీ పనులు ఎక్కువ భాగం ఇప్పటికే మంజూరై పనులు జరుగుతున్నాయని,మిగిలిన భాగం కూడా త్వరలోనే మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగినది. సమస్యను తెలియజేసిన వెంటనే కాలనీలో జలమండలి అధికారులతో కలిసి పర్యటించి సమస్యను స్వయంగా చూసి పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన కార్పొరేటర్ ను స్థానికులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రవీందర్,సూపర్వైజర్ కిషన్‌తో పాటు బస్తీవాసులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో వరంగల్ రహదారి నిర్మాణం మరమ్మత్తు బాధ్యతలను జీహెచ్ఎంసీకి అప్పగించండి

**ఎలివేటెడ్ కారిడార్‌తో ఉప్పల్ మార్గం అధ్వాన్నంగా మారింది..**

**మంత్రి వెంకట్‌రెడ్డిని కోరిన పరమేశ్వర్‌రెడ్డి**



**ఉప్పల్,ఆగస్టు11 (సూర్యరేఖ)** ఉప్పల్-నారపల్లి వరకు చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగంగా సాగడం లేదని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. పనులు చేపట్టి ఏడు సంవత్సరాలు అయినప్పటికీ ఎక్కడి పనులు అక్కడనే ఉన్నాయన్నారు.ఈ పనుల కారణంగా ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి తీవ్రంగా దెబ్బతిని అధ్వాన్నంగా తయారై నిత్యం రాకపోకలకే కాకుండా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయన్నారు.వరంగల్ జాతీయ రహదారి కావడంతో ప్రతిరోజూ వేలాది మంది నివాసితులు, ప్రయాణికులు,పాఠశాల విద్యార్థులు ఈ మార్గం గుండానే రాకపోకలను రాగిస్తున్నట్టుగా చెప్పారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో గుంతలు పడి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. సోమవారం పరమేశ్వర్‌రెడ్డి,వజ్రేష్ యాదవ్,లు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు.ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి పరిస్థితి దారుణంగా తయారు అయిందన్నారు.ఈ నేపథ్యంలో ఉప్పల్ రింగురోడ్డు నుంచి నల్లచెరువు వరకు రహదారి నిర్మాణం లేదా మరమ్మత్తు పనులను జీహెచ్ఎంసీ చేసేలా ఆర్ అండ్ బీ నుంచి ఎన్ఓసీ ఇప్పించాలని పరమేశ్వర్‌రెడ్డి కోరారు.దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో పాటు వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు ఫోన్ చేసినట్టుగా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు.కారిడార్ విషయాన్ని పక్కన పెట్టి వెంటనే రోడ్డు నిర్మాణం, కావాల్సిన మరమ్మతులను చేపట్టాలని ఆదేశించారని పరమేశ్వర్‌రెడ్డి చెప్పారు.

## బెల్లంపల్లి ఎమ్మెల్యేకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు..



**బెల్లంపల్లి,ఆగస్టు11(సూర్యరేఖ)**బెల్లంపల్లి ఎమ్మెల్యేకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు వారు మాట్లాడుతూ...47వ వివాహ వార్షికోత్సవం జరుపు కుంటున్న పుణ్య దంపతులైన ఎమ్మెల్యే వినోద్ వెంకట్ స్వామి-గడ్డం రమదేవి దంపతులకు ఆ భగవంతుడు ఎల్లప్పుడూ ఆయురారోగ్య అష్టై శ్వర్యాలను ప్రసాదించాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా మని తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్తమారి సూరిబాబు,మాజీ మున్సిపల్ చైర్మన్ బెల్లంపల్లి,ముచ్చర్ల మల్లయ్య,పట్టణ అధ్యక్షుడు బండి రాము కాంగ్రెస్ సేవాదళ్ మాజీ జిల్లా అధ్యక్షుడు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన సబ్ కలెక్టర్ కు శాలువాతో సత్కరించిన ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్



**బెల్లంపల్లి,ఆగస్టు11(సూర్యరేఖ)** టిపిసిసి ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ 13వ వార్డు మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ నూతనంగా విచ్చేసిన సబ్ కలెక్టర్ డి.మనోజ్,ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి జమ్మికుంట విజయ్,మంచిర్యాల జిల్లా ఓబిసికో- చైర్మన్ బండి లక్ష్మణ్,బెల్లంపల్లి పట్టణ మైనార్టీ నాయకులు ఖదీర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి ఉత్సవాలు..

**శ్రీసర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సేవాదళ్**




**ఉప్పల్,ఆగస్టు11(సూర్యరేఖ)**రామంతపూర్ వెంకట్ రెడ్డినగర్ లో శ్రీసర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సేవాదళ్ ఆధ్వర్యంలో శ్రీసర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి ఉత్సవాలు పచ్చిమట్ల అనిల్ గౌడ్,సుదగాని మల్లేష్ గౌడ్,తాళ్ల బాలకృష్ణగౌడ్,రాజుగౌడ్,శ్రీశైలంగౌడ్,కిరణ్ గౌడ్,షానుర్ బాబుగౌడ్,కుమార్ గౌడ్,ల అధ్యక్షతన రామంతాపూర్ గౌడ బంధుమిత్రుల సహకారంతో జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించ డం జరిగింది.ఈ కార్యక్రమానికి అతిథులుగా బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్,మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్,ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులుగౌడ్,ఓబిసి ప్రెసిడెంట్ ఆనంద్ కుమార్ గౌడ్ అఖిలభారత రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు, వేములయ్యగౌడ్,హబ్సిగూడ మాజీ కౌన్సిలర్ కైలాష్ పతిగౌడ్,ఓబీసీ మోర్చా నాయకులు సోమశేఖర్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు గడ్డం సాయికిరణ్,గీత సెల్ కన్వీనర్ రఘుపతిగౌడ్,ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ టీఆర్ఎస్ సోమిరెడ్డి,టీఆర్ఎస్ నాయకులు నవీన్,శ్రీకౌండిన్య వెల్ఫేర్ అసోసియేషన్, వెంకట్ రెడ్డినగర్ గౌడ సంఘం అధ్యక్షులు మల్లేష్ గౌడ్ జిఎస్ వెంకన్నగౌడ్,ట్రెజరర్ శంకరయ్యగౌడ్,పూజారి సోమయ్య గౌడ్ మధుగౌడ్, యాదగిరిగౌడ్,రమేష్ గౌడ్,బి.అనిల్ గౌడ్,అరవింద్ గౌడ్ ఓబీసీ డివిజన్ ప్రెసిడెంట్ శివగౌడ్, ఆదినారాయణగౌడ్,టిఆర్ఎస్ వి ప్రశాంత్ గౌడ్, మల్లేష్ గౌడ్,శ్రీశ్రీశ్రీ త్రిశక్తి నల్లపోచమ్మ దేవాలయం అధ్యక్షులు సుధాకర్,శంకర్,సుదర్శన్ రెడ్డి ఇతర కుల సంఘాల నాయకు లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**ఉప్పల్,ఆగస్టు11(సూర్యరేఖ)** ఉప్పల్ మార్కెట్ వద్ద గల జిల్లా పరిషత్ సెకండరీ హైస్కూల్ లో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ ప్రైవేట్ స్కూళ్లు కాలేజీల్లో మాత్రల పంపిణీ చేస్తా మని 1-19 సంవత్సరాలున్న వారంతా ఈ మాత్రలు వేసుకోవాలని సూచించారు. పేగుల్లో ఉండే నులిపురుగులను నివారించి రక్తహీనతను అధిగమించేందుకు రోగనిరోధక శక్తి పెంచేందుకు ఇవి దోహదపడతాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ సి.ఉమాగౌరీ స్కూల్ హెడ్ మాస్టర్ అశోక్ డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి,డిఐఓ. కౌషిక్ ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌశిల్యా రాణి,ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రివర్యులు హరీష్ రావు,కు ఆహ్వాన పత్రిక అందజేత





**నిజాంపేట,ఆగస్టు11(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ నంద్యాల బాల్రెడ్డి కూతురు నికిత వివాహానికి హాజరుకావాలని సోమవారం మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,అలాగే మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి,లకు వివాహ ఆహ్వాన పత్రిక అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల సుస్మిత,మణిత్ రెడ్డి,మాజీ ఎంపిటిసి చంద్రశేఖర రావు,మాజీ సర్పంచ్ కేతావత్ సుభాష్ పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన సహ ఆచార్యులకు సన్మానం





**ఉప్పల్,ఆగస్టు11 (సూర్యరేఖ)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో ఇటీవల అసోసియేట్ ప్రొఫెసర్/సహ ఆచార్యులుగా పదోన్నతి పొందిన వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్ (జంతుశాస్త్రం),డా.ఎన్.రాజశ్రీ (అర్థశాస్త్రం) లను ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షతన అధ్యాపక సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ... పదమూడేళ్ళ పాటూ అంకితభావంతో చేసిన సేవకి గుర్తింపు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది సంఘం కార్యదర్శి జె.విశ్వనాథ్ కుమార్, డా.సిహెచ్ సత్యనారాయణ,డా.జి.తిరుపతయ్య, కె.గీత,డా.ఎస్ యమున,డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్. చంద్రసాగర్ డా.పి.వెంకటేశ్వర్లు ఎం.స్రవంతి పి.విజయలక్ష్మి ఎల్.అనూష కె.అరుణ పి.సూర్య, దామోదర్ పుష్ప,షకీలా తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రధాన రహదారిని పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,ఆగస్టు11(సూర్యరేఖ)** ఇటీవల కురుస్తున్న వర్షాలతో ఉప్పల్ ప్రధాన రహదారి గుంతలు పడి ప్రజలు వాహనదారులు అతలాకుతలం అవుతుండడంతో సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రోడ్డుని కారులతో కలిసి పరిశీలించారు. గుంతలను ఎప్పటికప్పుడు పూడ్చి వేయాలని అధికారులకు సూచించారు. అధికారులు వెంటనే చేస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చి పనులను ప్రారంభించారు. ముఖ్యంగా ఉప్పల్ బస్టాండ్ నుంచి నల్లచెరువు వరకు పెద్ద ఎత్తున గుంతలు పడడంతో అధికారులు పూడ్చి వేసేందుకు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు,సిబ్బంది,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వేస్ట్ డీకంపోజర్ వల్ల అధిక లాభాలు పొందవచ్చు..

రైతు రత్నగారి రాజేశ్వర్ రెడ్డి



**నిజాంపేట,ఆగస్టు11(సూర్యరేఖ)** వేస్ట్ డికంపోజర్ వాడడం వల్ల భూమికి అనేక లాభాలు పొందవచ్చని నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన రైతు రత్నగారి రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వ్యవసాయ కేంద్రంలో వేస్టికంపోజర్ వాడడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఒక జీవన ద్రావణం బయో సొల్యూషన్ దీనివలన పొలంలో సేంద్రియ పదార్థాలు పెరిగి నేల సారవంతంగా మారుతుందన్నారు. దీనిని వాడడం వల్ల ఖర్చులు తగ్గింపు రసాయన ఎరువులు పురుగు మందుల ఖర్చు గణనీయంగా తగ్గుతుందని. చిన్న బాటిల్ వేస్ట్ డీకంపోజర్ తో పెద్ద మొత్తంలో తయారు చేసుకోవచ్చు నేలలో సూక్ష్మజీవుల సంఖ్యను పెంచుతూ భూమిని మరింత ఆరోగ్యంగా ఉంచుతుంది తయారైన సేంద్రియ ఎరువులు నేలలో నీటిని ఎక్కువ కాలం నిల్వఉంటూ పోషకాలు లభ్యత భాస్వరం పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. వ్యవసాయానికి ఒక చక్కని పరిష్కారమని పర్యావరణానికి హాని కలగకుండా తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందవచ్చన్నారు.

## రైతు భీమా దరఖాస్తుల స్వీకరణ..



**నిజాంపేట,ఆగస్టు11(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులైన రైతుల నుండి పోర్టల్ లో నమోదు కార్యక్రమం చేపట్టామని వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ సంవత్సరం జూన్ 5లోపు వచ్చిన పట్టా పుస్తకాలు కలిగిన రైతులందరూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఈ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. రైతు అకాల మరణం సంభించినప్పుడు నామిని బ్యాంకు ఖాతాలో రూ.5 లక్షల జమచేయబడును. రైతు భరోసా దరఖాస్తు చివరి తేదీ ఆగస్టు13 కావున రైతులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి రమ్య, తాజా మాజీ ఉపసర్పంచ్ సంజీవ్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.


## అలుగు పారుతున్న నందిగామ సాయ చెరువు..



**నిజాంపేట,ఆగస్టు11(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలోని సాయ చెరువు అలుగు పారుతుంది. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు సాయ చెరువు నిండుకుండలా మారింది. దీంతో గ్రామస్తులు రైతులు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. గ్రామ యువకులు మత్తెడ వద్దకు వెళ్లి నీరు ప్రవాహాన్ని చూస్తూ సెల్ఫీలు దిగుతున్నారు. ఈ సంవత్సరం కూడా వర్షాలు సమృద్ధిగా కురడంతో రైతులు ఆనందపడుతున్నారు.

## జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జి జీవన్ సింగ్



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు 11(సూర్యరేఖ)** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జి ఠాకూర్ జీవన్ సింగ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ. బై పోల్లో ఎన్నికల్లో అధిష్టానం ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థి గెలుపునకు ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఏరియాలో మల్టీ డిపార్ట్ మెంటల్ సమావేశాలు..

**ఏరియా జిఎం జి.దేవేందర్**




**మందమర్రి,ఆగస్టు11(సూర్యరేఖ)** నేటి నుండి 20 తారీకు వరకు మందమర్రి ఏరియాలోని గనులలో,డిపార్ట్మెంట్,లలో బహుళ విభాగాల (మల్టీ డిపార్ట్ మెంటల్) సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఏరియా జిఎం జి. దేవేందర్ తెలిపారు.సోమవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలోనే కాన్ఫరెన్స్ హాల్లో ఏరియా జిఎం జి.దేవేందర్ అధ్యక్షతన సంబంధిత హెచ్ఓడిలతో, యూనియన్ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.అనంతరం విలేకరులతో నిర్వహించిన సమావేశంలో జిఎం.దేవేందర్ మాట్లాడుతూ...ఈ నెల 12 నుండి 20 తారీకు వరకు మందమర్రి ఏరియాలోని గనులలో,డిపార్ట్మెంట్ లలో నిర్వహించబోయే మల్టీ డిపార్ట్ మెంటల్ సమావేశాల్లో ఆయా గనుల,శాఖల్లోని కార్మికులతో సమావేశమై 2024-25 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ సాధించిన అంశాలతో పాటు 2025-26 సంవత్సరంలో కంపెనీ లక్ష్యాలు సాధించిన వివరాలు, భూగర్భగనుల యంత్రముల వినియోగం,ఉద్యోగుల హాజరు శాతం,సింగరేణి సంస్థలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు కంపెనీ భవిష్యత్తు, ప్రణాళికలు ముందున్న సవాళ్లు,కంపెనీ లక్ష్యాలను సాధించడానికి సమష్టిగా ఏంచేయాలనే తదితర అంశాల గురించి చర్చించనున్నట్లు జిఎం వివరించారు.బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి ఏరియాలోని పలు విభాగాల అధికారులు,కార్మికులు ఒకే చోట సమావేశమై కార్మికుల అభిప్రాయాలు తెలుసుకుని,అవసరమైన వ్యూహాలు ప్రణాళికలు రూపకల్పన, ఇతర సమస్యల గురించి మల్టీ డిపార్ట్ మెంటల్ చర్చల్లో చర్చించాలని సంబంధిత అధికారులకు జిఎం దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఐఈడి (ఎస్ఈ) కిరణ్ కుమార్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, మందమరి ఏరియా హెచ్ఓడిలు గనుల ఏజెంట్లు, మేనేజర్లు,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు,విద్యార్థినుల భద్రతకు షీ టీమ్ భరోసా

**జిల్లా షీ టీం ఎస్ఐ ఉషారాణి,పట్టణ ఎస్ఐ ఎస్.రాజశేఖర్**



**మందమర్రి,ఆగస్టు11(సూర్యరేఖ)** మహిళలు,విద్యార్థునులపై వేధింపులను అరికట్టడానికి,వారి భద్రతను పర్యవేక్షించడానికే షీ టీం పనిచేస్తుందని జిల్లా షీ టీం ఎస్ఐ ఉషారాణి,పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు స్పష్టం చేశారు.సోమవారం పట్టణంలోని మహాత్మా గాంధీ జ్యోతిబా ఫూలే బాలికల పాఠశాలలో "షీ టీమ్" ఆవశ్యకతపై విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా షీ టీం ఎస్ఐ ఉషారాణి మాట్లాడుతూ డ్రగ్స్ వలన కలిగే అనర్థాలు,జిల్లాలో ఉన్న షీ టీమ్,దాని ప్రాముఖ్యత,నిర్వహించే విధుల గురించి,మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి,బాల్య వివాహాలు,ఈవ్ టిజింగ్,టి సేవ్ అప్లికేషన్,ఫోకో యాక్ట్,సోషల్ మీడియా,దాని పరిణామాల గురించి,సైబర్ క్రైమ్స్,సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి,డయల్ 100 ప్రాముఖ్యత,సమాజ రుగ్మతల గురించి,సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి,సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించారు.ఎవరైనా డ్రగ్స్ సేవించినా,మహిళలను వేధించినా రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలని,వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు.మహిళలు యువతులు విద్యార్థినీలను వేధింపుల నుండి రక్షించేందుకే షీ టీమ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.బస్టాప్ లు,పాఠశాలలు,కళాశాలలు,ఇతర బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో ఉంటూ,ఆకతాయిల ఆగడాలు అరికట్టడమే షీ టీమ్స్ ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు.ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని,వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. అనంతరం పట్టణ ఎస్సై ఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ..విద్యార్థినీలు చదువుపై దృష్టి సారించాలని వారి రక్షణ బాధ్యతను పోలీసులు తీసుకుంటారని తెలిపారు.ఆపద సమయంలో నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని షీ టీం సేవలను సద్వినియోగం చేసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు శ్రావణ్,సతీష్ జ్యోతి శ్రీలత,పట్టణ పోలీస్ సిబ్బంది విద్యాలయం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బి సునీత, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థినీలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి..

**ఆరుగురి అరెస్ట్..**


**రూ.1,73,720 నగదు,6సెల్ ఫోన్ల స్వాధీనం..**




**నిజాంపేట,ఆగస్టు11(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట,రజాక్ పల్లి గ్రామ శివారులో గల పౌల్ట్రీ ఫామ్ లో కొందరు మూడుముక్కల పేకాట ఆడుతున్నారని విశ్వనీయ సమాచారంతో అధికారుల అనుమతి పొంది సోమవారం టాస్క్ ఫోర్స్ అధికారులు ఎస్ఐ రాజేష్,తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురు మంది వ్యక్తులను అదుపులో తీసుకోవడం జరిగింది.వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి వారి వద్ద రూ.1,73,720 నగదు 6సెల్ ఫోన్లు,స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నిందితుల వివరాలు మెంచు శ్రీకాంత్,చిట్యాల రాజు,గోపరి పెంటయ్య,జీడిపల్లి నాగరాజుగౌడ్,చంద్రం రాజేశం,లపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఎవరైనా జూదం ఆడిన,ఆడడానికి అనుమతించిన క్రిమినల్ కేసులు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

## భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి..

**ధ్వజస్తంభ పునః ప్రతిష్టాపనలో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి**





**రాజేంద్రనగర్,ఆగస్టు11(సూర్య రేఖ) :** ఆ భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శకాలనీలోని శ్రీఅభయాంజనేయ స్వామి,శ్రీశివ పంచముఖ దేవాలయంలో స్వామి వారి శ్రావణమాస అష్టోత్తర శతకలాభిషేక సహిత మన్యరుద్రావన ధ్వజస్తంభ పునఃప్రతిష్టాపన నిర్వహించారు. నియమనిష్టలు. వేద మంత్రాల మధ్య జరిగిన ఈ కార్యక్రమాలకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా హాజరై ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పూజలు చేశారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ...ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందిస్తూ స్వామి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఆనందంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ధ్వజస్తంభ పునఃప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన తోకల శ్రీనివాస్ రెడ్డికి శాలువ కప్పి ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు లక్ష్మణ్,కుమారస్వామి,పుణ కృష్ణ,సత్యనారాయణ సురేష్,పి.రవి బాలరాజ్,శ్రీశైలం,నరేష్,ఎన్ను శ్రీనివాస్ రెడ్డి,బబ్లూ,ఎన్ను శంకర్ రెడ్డిలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నిషేధిత పొగాకు ప్యాకెట్ల పట్టివేత



**తాండూర్,ఆగస్టు11 (సూర్యరేఖ)** తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత గుట్కా,పొగాకు ప్యాకెట్లను పట్టుకున్నట్లు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం. సోమవారం సాయంత్రం రేపేల్లివాడ సమీపంలో పోలీసు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టామని,ఈ తరుణంలో అటు వైపుగా మారుతి వ్యాన్ ను అనుమానంతో తనిఖీ చేయగా కార్ వెనుకాల సుమారు రూ.40 వేలు విలువగల నిషేధిత పొగాకు ప్యాకెట్లు లభ్యమైనట్లు ఎస్సై తెలిపారు. ఆదిలాబాద్ కు చెందిన సయ్యద్ అదిల్,సయ్యద్ ఫయాజ్,రాజు అనే ముగ్గురు వ్యక్తులు ఈ నిషేధిత పొగాకు ఉత్పత్తుల బ్యాగులను మంచిర్యాలకు తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు వారిని పట్టుకొని పూర్తిస్థాయిలో విచారించి తదుపరి చర్య కొరకు మంచిర్యాల ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కు అప్పజెప్పి కేసు నమోదు జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## జాతీయ నులి పురుగు దినోత్సవ సందర్భంగా ఆల్బండోజల్ ట్యాబ్లెట్ల పంపిణీ..




**నిజాంపేట,ఆగస్టు11(సూర్యరేఖ)** మండల కేంద్రంలో సోమవారం జాతీయ నూలి పురుగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు ఆల్బండోజల్ ట్యాబ్లెట్ అందించామని డాక్టర్ సాయికృష్ణ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆగస్టు 11జాతీయ నూలి పురుగు దినోత్సవం రోజు 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు ఆల్బండోజల్ ట్యాబ్లెట్ ను అందించామని.ఈ ట్యాబ్లెట్ ద్వారా ఏలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా రక్తం వృద్ధి చెందుతూ రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారియాదగిరి,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మహేందర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ చారి, రమేష్,దేవయ్య,వెంకటస్వామి,ఆశ వర్కర్లుబండారి అనిత,కొమ్మటబాలమణి,పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం..

**కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్**



**ఉప్పల్,ఆగస్టు11(సూర్యరేఖ)** సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజల పాలిట వరంగా మారిందని నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ అన్నారు.సోమవారం నాచారం డివిజన్ కు చెందిన పలువురికి వివిధ కారణాలవల్ల ప్రైవేటు వైద్యం చేయించుకొని సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయ్యింది. కార్పోరేటర్ లబ్ధిదారులు ఫాతిమా ఉన్నిసాకు రూ. 21వేలు,నాచం నాగ రాజుకు రూ 2లక్షల 25 వేలు,సుగుణకు రూ.23వేలు మంజూరయ్యాయి. కార్పొరేటర్ శాంతి సాయి జనశేఖర్ సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న వారికి త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.

## ఓట్ల దొంగతనం..ప్రజాస్వామ్యానికి అవమానం..

**డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు**



**కామారెడ్డి,ఆగస్టు11( సూర్య రేఖ)** ఎన్నికల కమిషన్ ఓట్ల దొంగతనం ప్రజాస్వామ్యానికి అవమానమని డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు అన్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..భారతీయ జనతా పార్టీ ఈసీ ఓట్ల దొంగతనం చేసిందని ఈసీ చేసిన ఓట్ల దొంగతనంతోనే నేడు మోదీ ప్రధాని పీఠంపై కూర్చున్నారని అన్నారు.ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ మీడియా సమావేశం పెట్టి ఓట్ల దొంగతనం ఎలా జరిగిందో స్పష్టమైన ఆధారాలతో కళ్లకు కట్టినట్లు చూపించాలని ఈసీ బీజేపీ రెండు ఒకటేనని నిరూపించారని తెలిపారు.ప్రధాని పీఠంపై నరేంద్ర మోడీ దొడ్డిదారిన కూర్చున్నారని ఎలక్షన్ కమిషన్ కళ్ళు తెరిచి ఓటర్ జాబితాను నిష్పకంగా వ్యవహరించి తప్పులను సరిదిద్ది ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బీహార్ ఎన్నికలు బ్యాలెట్ తో నిర్వహించి ఓటర్ జాబితాను ప్రక్షాళన చేయడంతో భారతీయ జనతా పార్టీ అసలు రంగు బయటపడిందని ఎన్నికల కమిషన్ ఇప్పటికైనా తప్పు తెలుసుకుని సరిదిద్దుకోకపోతే దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టి తమ పోరాటం కొనసాగిస్తామని కళా శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండ్లరాజు,యువజన కాంగ్రెస్ నాయకులు గోని శ్రీనివాస్,గొడుగుల శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ పాత శివక కృష్ణమూర్తి,పార్టీ నాయకులు రాజా గౌడ్,ఐరన్ సందీప్,పంపరు లక్ష్మణ్ లక్ష్మీరాజ్యం,మసూద్,రామ్ కుమార్ గౌడ్ జమీల్ భాస్కర్ దోమకొండ శ్రీనివాస్,గంగాధర్,కిరణ్ నరహరి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన విశ్వవిద్యాలయంలో జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్‌పై తెలంగాణ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల జాతీయ వర్క్‌షాప్..









**రాజేంద్రనగర్,ఆగస్టు11(సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ ప్రధాన కార్యాలయంలో కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం తెలంగాణ ఉన్నత విద్యా మండలి (టిజిసిహెచ్ఇ) సంయుక్తంగా నిర్వహించిన ఒక రోజు జాతీయ వర్క్‌షాప్‌లో తెలంగాణ సంస్థలలో విద్యా నైపుణ్యం మరియు పోటీతత్వం కోసం దార్శనికతను హైలైట్ చేస్తూ టిజిసిహెచ్ఇ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టరెడ్డి ముఖ్యఅతిథి ప్రసంగం చేశారు. అనంతరం తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.రాజిరెడ్డి అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ ఉన్నత విద్యలో సంస్థాగత ర్యాంకింగ్,నాణ్యత పెంపుదల యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల వైస్-ఛాన్సలర్లు సహా విశిష్ట ప్రముఖులు పాల్గొన్నారు.టిజిసిహెచ్ఇ చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టరెడ్డి విస్తరించిన విశ్వవిద్యాలయ లైబ్రరీని ఈ సందర్భంగా ప్రారంభించారు. విద్యార్థులు,అధ్యాపకులు లైబ్రరీ వనరులను సులభంగా డిజిటల్ యాక్సెస్ చేయడానికి "మైలాఫ్ట్" మొబైల్ యాప్ (మైలైబ్రరీ ఆన్ ఫింగర్ టిప్స్) ఉపయోగపడుతుందని తెలిపారు. వర్క్‌షాప్‌లో ఎన్ఐఆర్ఎఫ్ పద్ధతి,ఉత్తమ పద్ధతులపై ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌పై కన్సల్టెంట్, నిపుణుడు డాక్టర్ కె.వీరాంజనేయులు లోతైన ప్రజెంటేషన్ ఇచ్చారు. అంతర్జాతీయ జాతీయ సహకారాలు సరిపోకపోవడం గ్రాడ్యుయేట్ ఉపాధి, ప్లేస్‌మెంట్ డేటాలో అంతరాలు అధ్యాపక-విద్యార్థి నిష్పత్తి,అధ్యాపక అర్హతలలో మెరుగుదల అవసరం, ర్యాంకింగ్ పారామితులలో ప్రతిబింబించే పరిమిత ఔట్రీచ్ ఇన్‌క్లూజివిటీ చొరవలు మంచి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌ను పొందడంలో ఉపయోగపడతాయని ఆయన అన్నారు.వర్క్‌షాప్ అధ్యాపకులు, పరిశోధకులు అధిక సైటేషన్ ప్రభావంతో ఎస్.సి.ఐ./స్కోపస్ ఇండెక్స్ జర్నల్స్‌లో ప్రచురించడానికి ప్రోత్సహించడం నిధులతో కూడిన ప్రాజెక్టులు, ఇంక్యుబేషన్ సెంటర్లు పేటెంట్ ఫెసిలిటేషన్ ద్వారా పరిశోధన మరియు ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థలను బలోపేతం చేయడం విద్యార్థుల మార్పిడి,ఉమ్మడి డిగ్రీలు సహకార పరిశోధన కోసం అంతర్జాతీయ సహకారాలను ఏర్పాటు చేయడం, ప్లేస్‌మెంట్ కార్యకలాపాలు పరిశ్రమ సంబంధాలు, పూర్వ విద్యార్థుల నిశ్చితార్థాన్ని మెరుగుపరచడం గురించి సూచించింది. అధ్యాపక-విద్యార్థి నిష్పత్తిని ఉత్తమంగా కొనసాగిస్తూ అధిక అర్హత కలిగిన అధ్యాపకులను నియమించడం నిలుపుకోవడం, గ్రామీణ మరియు అణగారిన వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా ఔట్రీచ్ సామాజిక బాధ్యత కార్యక్రమాలను విస్తరించడం ర్యాంకింగ్‌ను మెరుగుపరచడానికి విద్యా సుసంపన్నత కోసం ఐసిటి ఆధారిత అభ్యాసం డిజిటల్ లైబ్రరీలు ఎంఓఓసిలను ఉపయోగించడం ర్యాంకింగ్‌ను మెరుగుపరచడానికి అవసరమని తెలిపారు. టిజిసిహెచ్ఇ వైస్-చైర్మన్ ప్రొఫెసర్ ఈ.పురుషోత్తంబీ టిజిసిహెచ్ఇ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, జేఎన్టీయూ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి,మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, పాలమూరు విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎన్.శ్రీనివాస్,పివి నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ.జ్ఞాన ప్రకాష్,కాళోజీ నారాయణరావు హెల్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ నంద కుమార్ రెడ్డి డీన్‌లు,రిజిస్ట్రార్లు,అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, యూనివర్సిటీ లైబ్రేరియన్లు,తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఐక్యూఏసీ డైరెక్టర్లు,స్కల్లు యూనివర్సిటీ అధికారులు,డాక్టర్ ఎ.భగవాన్, రిజిస్ట్రార్,హార్టికల్చర్ డీన్ మరియు స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ జె.చీనా పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి





## యువ నాయకుడు కార్తీక్ రెడ్డి సమక్షంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ జన్మదిన వేడుకలు



**రాజేంద్రనగర్,ఆగస్టు11(సూర్యరేఖ)** రాజేంద్రనగర్‌లో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తూ పటిష్ఠమైన క్యాడర్ నిర్మాణంపై టీఆర్ఎస్ దృష్టి సారించిందని బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్మాణాత్మకంగా పార్టీని పటిష్టం చేయడానికి అందరు కృషి చేయాలన్నారు.ప్రజలు బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి వెంకటేష్ ఎంతగానో శ్రమిస్తున్నట్లు తెలిపారు.ఈ మేరకు అందరినీ కలుపుకొని పని చేస్తున్నారని గుర్తు చేశారు. వెంకటేష్ నిండు నూరేళ్ల సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ప్రజలు బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి వెంకటేష్ ఎంతగానో శ్రమిస్తున్నట్లు తెలిపారు.ఈ మేరకు అందరినీ కలుపుకొని పని చేస్తున్నారని గుర్తు చేశారు.వెంకటేష్ నిండు నూరేళ్ల సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ. ప్రజలందరినీ కలుపుకొని బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శ్రమించడం జరుగుతుందన్నారు. కార్తీక్ రెడ్డి సారధ్యంలో పార్టీ బలోపేతంపై దృష్టి పెడుతామన్నారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నోముల రాము యాదవ్, యాదగిరి భాస్కర్ ఎడ్లకాడి సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు



**కామారెడ్డి,ఆగస్టు11(సూర్యరేఖ)** శ్రావణమాస సోమవారం సందర్భంగా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి.సిద్ధరామేశ్వర ఆలయం శివనామ స్మరణతో మారుమోగింది.ఆలయ ప్రధాన అర్చకులు కూడగండ్ల రామగిరి శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు చేశారు.కామారెడ్డి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి సామూహిక అర్చనలు సత్యనారాయణ వ్రతాలు చేసుకున్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో చండీ మంత్రాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు.

## హిమాయత్ సాగర్‌కు భారీ వరద..3 గేట్లు ఎత్తి మూసీలోకి నీటి విడుదల



**రాజేంద్రనగర్,ఆగస్టు11(సూర్యరేఖ)** హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి.ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగర జంట జలాశయాలైన హిమాయత్ సాగర్,ఉస్మాన్ సాగర్,లకు వరద పోటెత్తింది.హిమాయత్ సాగర్‌కు భారీగా వరద నీరు చేరుతుండడంతో..జలమండలి అధికారులు మూడు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.హిమాయత్ సాగర్ ఇన్‌ఫ్లో 2 వేలు కాగా,ఔట్ ఫ్లో 1400 క్యూసెక్కులుగా ఉంది.హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తడంతో మూసీకి వరద ఉధృతి పెరిగింది.మూసీ వంతెనపై వరద ప్రవాహంతో ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డును మూసివేశారు. రాజేంద్రనగర్, హిమాయత్ సాగర్ వైపు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

## అక్రమంగా సర్వేయర్ డబ్బు డిమాండ్ చేసిన రిపోర్టర్

**వార్తల పేరుతో భయపెట్టాడని ఫిర్యాదు**
**సర్వేయర్ రికార్డ్ చేసి పోలీసులకు ఫిర్యాదు**
**సాక్షాధారాలతో పోలీసులు అరెస్ట్**



**రామాయంపేట,ఆగస్టు11(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణానికి చెందిన ఎన్సెట్టి శ్రీకాంత్ నార్సింగ్ మండలంలో ప్రైవేట్ సర్వేయర్ గా పనిచేస్తున్నాడు.అతనిపై కౌడి పల్లికి చెందిన ఓబులేష్ లింగం గౌడ్,టీవీ రిపోర్టర్ శ్రీకాంత్ పై సర్వేయర్ అక్రమాలు వార్త శ్రీకాంత్ ను బ్లాక్ మెయిల్ చేశాడని శ్రీకాంత్ రామాయంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో రామాయంపేట పోలీసులు దర్యాప్తు చేసి ఆధారాలతో లింగం గౌడ్ ను అదుపులోనికి తీసుకొని ప్రశ్నించారు.ఫిర్యాదుదారుని వివరాల ప్రకారం..రిపోర్టర్ లింగ గౌడ్ తనను రూ.లక్ష రూపాయలు డిమాండ్ చేశారని,మొదట తాను ఐదువేల రూపాయలు ఫోన్ పే ద్వారా లింగం గౌడ్ కు పంపించడం జరిగిందన్నారు.కానీ రూ.రెండు లక్షల రూపాయలు డిమాండ్ చేస్తూ మెదక్ కు రావాలని,మెదక్ కు వెళ్లిన తర్వాత కారులో వచ్చిన లింగం గౌడ్ బెదిరించడంతో శ్రీకాంత్ అతనికి మరో రూ.5 వేలు ఇవ్వడం జరిగిందన్నారు.అంతేకాకుండా బంగారు ఉంగరం గుంజుకున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.శ్రీకాంత్ ఈ తతంగం అంత రహస్యంగా ఫోన్ లో వీడియో తీసి వాయిస్ రికార్డ్ చేసి పోలీసులకు ఆధారాలుగా ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని లింగం గౌడ్ ను అరెస్టు చేసి ప్రశ్నించగా అతడు నిందితుడుగా తేలడంతో అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు పోలీసులు తెలిపారు.రామాయంపేట సీఐ వెంకటరాజా గౌడ్,ఎస్సై బాలరాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్ భారత్ ఆత్మగౌరవ పోరాటం






**కనకణంలో దేశభక్తి పెంపొందించుకోవాలి..**
**ప్రధాని మోడీ ప్రపంచానికి రోల్డ్ మోడల్..**
**తిరంగా యాత్రతో జాతీయ జెండా ఎగరాలి..**
**బిజెపి జిల్లా అధ్యక్షుడు మాల్దాస్ మల్లేశం గౌడ్**
**పేట పట్టణంలో వైభవంగా జాతీయ జెండాలతో అతిపెద్ద తిరంగా జెండాతో దేశ ర్యాలీ..**

**రామయంపేట్,ఆగస్టు11(సూర్యరేఖ)**దేశ ప్రజల్లో మాతృ దేశభక్తి రేకెత్తించడానికి తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఐక్యమత్యం దేశభక్తి ఉంటేనే మన దేశాన్ని మనం రక్షించుకోగలమని మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్ దాస్ మల్లేశంగౌడ్ అన్నారు.ఆయన రామాయంపేట పట్టణంలో భారత్ అమృత ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ జెండాతో పాటు జాతీయ జెండాలు పట్టుకొని విద్యార్థులు ఏబీవీపీ బీజేపీ నాయకులు నిర్వహించిన ర్యాలీ అనంతరం మాట్లాడుతూ. భారతదేశంలో ఉన్న ప్రజలు జాతీయత భావాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈనాడు భారతదేశంపై పొరుగు దేశాలు చేస్తూ అమాయకులైన దేశ ప్రజలను తీవ్రవాదుల రూపంలో చంపివేయడం జరుగుతుందన్నారు. గతంలో జరిగిన ప్రభుత్వాలు చేయలేని సాహసాన్ని మన ప్రధాని నరేంద్రమోడీ పాల్గంలో జరిగిన హింసకాండకు బదులుగా పాకిస్తాన్,ను నిలువరించి ఆ దేశంలోకి చొచ్చుకపోయి దుండగులను హతమార్చారన్నారు. భారత సైన్యం అసమాన ప్రతిభతో చిన్నాభిన్నం చేయడంతోపాటు కాల్పులు జరిపిన దుండగులను రెండు రోజుల్లో మట్టి పెట్టారన్నారు.ఈ ఐక్యమత్యం జాతీయత ప్రజలందరూ ఏకతాటిపై నిలబడి మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు.ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి ఐక్యమత్యం చాటాలని కోరారు.ఈ తిరంగా యాత్ర ద్వారా ప్రజలు జాతీయ దినోత్సవం నాడే కాకుండా ఎల్లప్పుడు జాతీయభావాలను పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ. జాతీయ దినాల్లో మాత్రమే కాకుండా జాతీయ జెండాలను స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించి దేశ స్వాతంత్రాన్ని మన కందించి ప్రాణాలర్పించిన వారి కోసం అప్పుడు ధ్యానించాలని అన్నారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ నాయకుడు రాగి రాములు మాట్లాడుతూ. మనమంతా కలిసికట్టుగా మతాలకు రాజకీయాలకతీతంగా జాతీయ భావాలను పెంపొందించుకొని ఒకరు సైనికునిగా అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అతి పెద్ద జెండాను పట్టుకొని కళాశాల మైదానం నుండి పట్టణవీధుల గుండా వందేమాతరం నినాదాలు చేస్తూ సిద్దిపేట్ చౌరస్తా నుండి 44వ జాతీయ రహదారి బస్టాండ్ ఎదురుగా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు శీలం అవినాష్ రెడ్డి,మాజీ పట్టణ అధ్యక్షుడు జంగంపల్లి శంకర్ గౌడ్, అల్లాడి రమేష్,ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలశేఖర్,ఓబిసి జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్,జిల్లా కౌన్సిల్ మెంబర్ వెలుముల సిద్ధ రాములు మండల అధ్యక్షులు నవీన్ గౌడ్,పట్టణ ప్రధాన కార్యదర్శి మన్నే ప్రవీణ్ రాజు,మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు,పట్టణ ఉపాధ్యక్షులు మర్క్ వెంకటేష్, మంగలి భరత్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ గౌడ్.ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్,సీనియర్ నాయకులు కార్తీక్ నాగరాజు, అనిల్,తదితరులు పాల్గొన్నారు.




# 115వ వ్యవసాయ పరిశోధన సేవ కోసం ఫౌండేషన్ కోర్సు






**పాల్గొన్న ఐసీఏఆర్,నార్మ్ ప్రతినిధులు**

**రాజేంద్రనగర్,ఆగస్టు11(సూర్యరేఖ)**రైతులకు,సమాజానికి ప్రత్యక్ష ప్రయోజనాలను అందించే ప్రాథమిక మరియు అనువర్తిత పరిశోధనలను కొనసాగించాలని ఉత్సాహం,దృఢ సంకల్పంతో వారి కెరీర్లలలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలని కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ సభ్యుడు డాక్టర్ చబిలేంద్ర రౌల్ అన్నారు.115వ ఫౌండేషన్ కోర్సు ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సర్వీస్ ఐసీఏఆర్-నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ లో ప్రారంభించారు. ఐసీఏఆర్ ఈ ప్రధాన కార్యక్రమం వ్యవసాయ పరిశోధన సేవలలో కొత్తగా నియమించబడిన శాస్త్రవేత్తలకు దిశానిర్దేశం చేయడానికి,శిక్షణ ఇవ్వడానికి రూపొందించారు.ఈ శిక్షణ భారతదేశ వ్యవసాయ సవాళ్లను పరిష్కరించడానికి అవసరమైన వృత్తిపరమైన నైపుణ్యాలు దృక్పథాలు,సహకార మనస్తత్వంతో వారిని సన్నద్ధం చేస్తుందన్నారు. మొత్తం మీద కొత్తగా నియమించబడిన 108 మంది శాస్త్రవేత్తలు కోర్సులో చేరారు. మొత్తం 108 మంది ప్రొబేషనర్లు,73 మంది పురుషులు,35 మంది మహిళలు దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలకు, 35 వ్యవసాయ విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 1960లలో ఆహార కొరత నుంచి స్వయం సమృద్ధి,ఆహార భద్రత సాధించే వరకు భారతదేశం ప్రయాణాన్ని ఆయన వివరించారు. పోషకాహార భద్రత,వాతావరణ మార్పు ప్రభావాలను పరిష్కరించేటప్పుడు నాణ్యత మెరుగుదల సహజ వనరులను పరిరక్షించడం యాంత్రీకరణ సామాజిక-ఆర్థిక చిక్కులను అర్థం చేసుకోవడం వైపు దృష్టి మరల్చాల్సిన ప్రస్తుత అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.న్యూఢిల్లీ ఐసిఎఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (ఫిషరీస్ సైన్స్ అగ్రికల్చరల్ ఎడ్యుకేషన్) డాక్టర్ జోయ్కృష్ణ జెనా,ఆధునిక వ్యవసాయ వ్యవస్థలలోని సవాళుఅవకాశాలపై ఆయన ఆలోచనలను పంచుకు న్నారు. వైవిధ్యీకరణ నాణ్యత పెంపుదల స్థిరత్వం బహుళ-విభాగ విధానాల ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. కష్టపడి పనిచేయాలని విస్తృత దృక్పథాన్ని అవలంబించాలని ఆయన పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో మిస్సెల్ సైంటిస్ట్ (రిటైర్డ్) అరుణ్ తివారీ నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్, కోర్సు సమన్వయకర్త డాక్టర్ ఎం.రమేష్ నాయక్ అకాడమీ శాస్త్రవేత్తలు సిబ్బంది పాల్గొన్నారు.



## పదోన్నతి పొందిన సహ ఆచార్యులకు సన్మానం..




**ఉప్పల్,ఆగస్టు11(సూర్యరేఖ)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో ఇటీవల అసోసియేట్ ప్రొఫెసర్/సహ ఆచార్యులుగా పదోన్నతి పొందిన వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్ (జంతుశాస్త్రం),డా.ఎన్ రాజశ్రీ (అర్థశాస్త్రం) లను ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షతన అధ్యాపక సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ... పదమూడేళ్ళ పాటూ అంకితభావంతో చేసిన సేవకి గుర్తింపు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది సంఘం కార్యదర్శి జె.విశ్వనాథ్ కుమార్, డా.సిహెచ్ సత్యనారాయణ,డా.జి.తిరుపతయ్య, కె.గీత,డా.ఎస్ యమున డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్రసాగర్ డా.పి.వెంకటేశ్వర్లు ఎం.స్రవంతి పి.విజయలక్ష్మి ఎల్.అనూష కె.అరుణ పి.సూర్య, దామోదర్ పుష్ప, షకీలా తదితరులు కార్యక్రమంలో పాల్గొనివారికి శుభాభినందనలు తెలిపారు.

## ఓపెన్ జింలో మొలకలు బీట్రూట్ జ్యూస్ పంపిణీ...



**నిజాంపేట,ఆగస్టు11(సూర్యరేఖ)** నిజాంపేట మండల కేంద్రంలోని ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ ఓపెన్ జిమ్ లో సోమవారం యోగ వ్యాయామం అనంతరం సభ్యులందరికీ బజార్ శ్రీనివాస్ గౌడ్ ప్రశాంత్ గౌడ్ ల సహకారంతో మొలకలు బీట్రూట్ జ్యూస్ ను అందించారు.ఉరుకుల,పరుగుల జీవితాల్లో యోగ వ్యాయామంతో పాటు మంచి పౌష్టికాహారం ఎంతో అవసరం అన్నారు.ప్రతి సండే దాతల సహకారంతో ఆరోగ్యకరమైన ఫ్రూట్స్ పదార్థాలు అందిస్తామని ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిపై దాడి చేసిన కేసులో సంబంధం లేని వ్యక్తులను తొలగించాలి

**జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు గుంట శ్రీశైలం**



**బెల్లంపల్లి,ఆగస్టు11(సూర్యరేఖ)** ఇంటిపై దాడి చేసిన కేసులో సంబంధం లేని సుమారు 27 మందిపై అక్రమ కేసు పెట్టారని,దాడికి సంబంధం లేని వ్యక్తులను కేసు నుంచి తొలగించాలని బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామిని జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు గుంట శ్రీశైలం కోరారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నేల మండలం అవడం గ్రామంలో తల్లి అక్రమ సంబంధం మరో వ్యక్తితో కొనసాగిస్తుందనే నెపంతో మానసిక వేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న దుర్కి అనిల్ అనే యువకుడి విషయం తెలిసిందే.అనిల్ ఆత్మహత్యతో కోపోద్రికులైన అనిల్ కుటుంబ సభ్యులు మరణానికి కారణమైన వ్యక్తి ఇంటి ముందు శవాన్ని ఉంచి అతని ఇంటి పై దాడి చేశారు.విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని దాడికి పాల్పడిన పలువురిపై కేసు నమోదు చేశారు.ఈ క్రమంలో దాడికి సంబంధంలేని సుమారు 27 మందిపై అక్రమ కేసు పెట్టారని ఆరోపిస్తూ బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామిని హైదరాబాద్ లోని తన కార్యాలయంలో కలసి ఈ విషయాన్ని మంచిర్యాల జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు గుంట శ్రీశైలం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ అనిల్ కుటుంబాన్ని పరామర్శించడానికి వస్తానని చెప్పడమే కాకుండా కేసు గురించి పూర్తి వివరాలు తెలుసుకొని,ఈ కేసులో సంబంధంలేని వ్యక్తుల పేర్లను తొలగించడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

# టీఎన్జీవో ప్లాట్లలో జరుగుతున్న అవకతవకలపై చర్యలు చేపట్టాలి

బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు



**మంచిర్యాల,ఆగస్టు11(సూర్యరేఖ)** ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారుతున్నాయని,మంచిర్యాల జిల్లా నస్పూర్ శివారులోని సర్వే నెంబర్ 42లో గల టీఎన్జీవో ప్లాట్లలో జరుగుతున్న అవకతవకలపై చర్యలు చేపట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కోరుతూ మంచిర్యాల జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ...గూడు కోసం గుడిసె వేసుకుంటే హుటాహుటిన తొలగించే ప్రభుత్వ అధికారులు,జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న టీఎన్జీవోకాలనీలో జరుగుతున్న అవకతవకలు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోరా అని ప్రశ్నించారు.నస్పూర్ శివారులో గల 42 సర్వేనంబర్ లో టీఎన్జీవో ప్లాట్లా లేక రియల్ ఎస్టేట్ వెంచరా అని సందేహం కలుగుతుందన్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని,లేనియెడల జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని బహుజన సమాజ్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్,జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు నాగుల కిరణ్ బాబు,నాయకులు జాడి ప్రేంసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## యువతిని పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన వ్యక్తికి జైలు శిక్ష

**మందమర్రి,ఆగస్టు11(సూర్యరేఖ)** యువతిని వివాహం చేసుకుంటానని నమ్మబలికి మోసపూరితంగా సహజీవనం చేసిన కేసులో ఎదునూరి సుధాకర్ కు సోమవారం ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక న్యాయమూర్తి కుమార్ వివేక్ రెండు సంవత్సరాల మూడు నెలల జైలు శిక్షతో పాటు రూ.12 వేల రూపాయల జరిమానా విధించారు.పట్టణానికి చెందిన 22 ఏళ్ల యువతిని సింగరేణి సంస్థ ఉద్యోగి ఎదునూరి సుధాకర్ ప్రేమ పేరుతో యువతితో 2016లో పరిచయం పెంచుకుని,పెళ్లి చేసుకుంటానని నమ్మించి,ఆమెను బలవంతంగా శారీరకంగా వాడుకున్నాడు.ఈ విషయం బాధితురాలు తన తల్లిదండ్రులకు తెలుపగా వారు సుధాకర్ ను నిలదీయడంతో తన తల్లిదండ్రులను ఒప్పించి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికాడు.కొద్దిరోజుల తర్వాత సుధాకర్ వేరే అమ్మాయితో పెళ్లి కుదిరినట్లు తెలుసుకున్న బాధితురాలు అతనిని ప్రశ్నించగా,ఎటువంటి సమాధానం ఇవ్వకుండా తప్పించుకు తిరుగసాగాడు.ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు పూర్తి చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు.ఈ కేసు విచారణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముస్కు రమణారెడ్డి 14 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి,నేరాన్ని నిరూపించారు.సాక్షుల వాంగ్మూలాలను,ఆధారాలను పరిశీలించిన అనంతరం నిందితుడు ఎదునూరి సుధాకర్ కు పలు సెక్షన్ల కింద శిక్షను ఖరారు చేసి సెక్షన్ 417 ఐపిసి కింద మూడు నెలలు సాధారణ జైలు శిక్ష,2 వేల రూపాయల జరిమానా,ఐపిసి 420 సెక్షన్ కింద 2 సంవత్సరాల జైలు శిక్ష,పది వేల రూపాయల జరిమానా,జరిమానా కట్టని పక్షంలో అదనంగా మూడు నెలలు జైలు శిక్ష అనుభవించాలని ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కుమార్ వివేక్ తీర్పును వెల్లడించారు.ఈ కేసులో శిక్ష పడేటట్లు కృషి చేసిన పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్,పబ్లిక్ ప్రాసిక్యూటర్,లైసెన్ అధికారి,సిడివోలను మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ అభినందించారు.

## వాసాల శంకర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఓదెలు



**మందమర్రి,ఆగస్టు11(సూర్యరేఖ)** ఇటీవల అనారోగ్యానికి గురై, యశోద ఆసుపత్రిలో చికిత్స పొంది,ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సింగరేణి రిటైర్డ్ కార్మిక అసోసియేషన్ అధ్యక్షుడు వాసాల శంకర్ ను సోమవారం మాజీ ఎమ్మెల్యే, విప్ నల్లాల ఓదెలు శంకర్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి,ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తుంగపిండి శంకర్,ఆవునూరి పోశం,ఆసం కొమురన్న,ఈర్ల సర్జన్,శనిగారపు కుమార్,సంగి రవి,వేల్పుల రవి,ఆరుముళ్ల నర్సింగరావులు పాల్గొన్నారు.

## సమతుల ఎరువుల వినియోగం పై రైతులకు అవగాహన



**మందమర్రి,ఆగస్టు11(సూర్యరేఖ)** వరిలో సమతుల ఎరువుల వినియోగంపై మందమర్రి మండలం గుడిపల్లి గ్రామ రైతులకు మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వరిలో ఒక ఎకరానికి దమ్ములో ఒక బస్తా డీఏపి లేదా మూడు బస్తాల సింగల్ సూపర్ ఫాస్ఫాట్ తో కేవలం 15 కిలోల యూరియా,పోటాష్ ఎరువులు వేయాలని,రెండవ దఫా అనగా నాటు వేసిన 20 నుంచి 25 రోజులకు ముప్పై నుంచి నలభై కిలోల యూరియాతో పాటు మరొక 15 కిలోల పోటాష్ వేసినట్లైతే పిలకలు బాగా వచ్చి పైరు ఏపుగా పెరిగి రోగనిరోధక శక్తి బాగుగా ఉంటుందని,చివరి దఫా అనగా చిరు పొట్ట దశలో 40 కిలోల యూరియాతో పాటు 20కిలోల పోటాష్ వేసుకున్నట్లైతే గింజ నాణ్యతతో పాటు గింజ బరువు కూడా అనుకున్నంతగా ఉంటుందని సూచించారు.అదే విదంగా బాస్వరం ఎరువులైనటువంటి డీఏపి,సింగల్ సూపర్ ఫాస్ఫేట్ ఎరువులతో జింకు వంటి సూక్ష్మ పోషకాన్ని కలిపి వేయరాదని,మోతాదుకు మించి ఎరువుల వినియోగంతో నేల చౌడు బారుతుందని రైతులకు అవగాహన కల్పించారు.

## కొల్చారం మండలంలో వరుస దొంగతనాలు



**కొల్చారం,ఆగస్టు11(సూర్య రేఖ):** కొల్చారం మండలంలో జరుగుతున్న వరుస దొంగతనాలు పోలీసులకు సవాలుగా మారాయి.గత పది రోజుల క్రితం మండల కేంద్రమైన కొల్చారంలో తాళం వేసి ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రీనివాస శర్మ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి రూ.2.50 వేల నగదుతో పాటు వెండి సామాగ్రి ఎత్తుకెళ్లారు.కాగా శనివారం రాత్రి వ్యాపార కేంద్రమైన రంగంపేటలోని తిరుమల రైస్ మిల్లులో తాళాలు పగలగొట్టి అల్మారాల్లో ఉన్న రూ.3 లక్షల నగదు ఎత్తుకెళ్లారు.కాగా ఆదివారం రాత్రి మండల కేంద్రమైన కొల్చారం మసీదు ఎదురుగా ఉన్న గ్రామానికి చెందిన ముత్యం శ్రీనివాస్ దుకాణం షటర్ తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించిన దొంగలు దుకాణంలో ఉన్న నగదు రూ.30 వేలతో పాటు,రూ.పది వేల విలువ గల కిరాణం సామాగ్రిని ఎత్తుకెళ్లారు.మండలంలో జరుగుతున్న ఈ వరుస దొంగతనాలు పోలీసులకు సవాలుగా మారాయి.ఇప్పటికైనా పోలీసులు రాత్రి సమయంలో పెట్రోలింగ్ చేయడంతో పాటు వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# బాధితురాలి కుటుంబానికి పూర్తి న్యాయం చేస్తాం

నిందితులకు కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం తరపున చర్యలు..

**వరకట్న వేధింపులతో ఇటీవల మరణించిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ధైర్యం చెప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ**



**కొండవరం(మొవ్వ):** వరకట్న వేధింపులకు బలైన పల్లికొండ శ్రీవిద్య ఆత్మకు శాంతి చేకూర్చేలా కుటుంబ సభ్యులకు పూర్తి న్యాయం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ భరోసా ఇచ్చారు.ఇటీవల వరకట్న వేధింపులకు ఉయ్యూరులో అత్త వారింటి వద్ద ఈ నెల మూడవ తేదీన మరణించిన పల్లికొండ శ్రీవిద్య వారి కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సోమవారం ఉదయం మొవ్వ మండలం, కొండవరం గ్రామంలో వారి గృహం వద్ద పరామర్శించి, జరిగిన సంఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను బాధితురాలి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని చర్యలు చేపట్టి నిందితులకు కఠిన శిక్షపడేలా బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో రాష్ట్ర మహిళా కమిషన్ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. తమ కుమార్తె చనిపోయేంత పిరికిది కాదని, పూర్తి విచారణ చేపట్టి న్యాయం చేయాలని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కోరారు.అనంతరం ఏపీ మహిళా కమిషన్ చైర్పర్సన్ మీడియాతో మాట్లాడుతూ కొండవరం గ్రామానికి చెందిన పల్లికొండ నాగరాజు, శివ నందీశ్వరమ్మల 23 ఏళ్ల కుమార్తె వివాహం జరిగిన మూడు నెలలకే చనిపోవడం చాలా బాధాకరమన్నారు. భర్తతో పాటు అత్తింటి వారు అదనపు కట్నం కోసం ఆమెను మానసికంగా, శారీరకంగా హింసించి మరణానికి గురిచేసిన వారిని క్షమించరాని తీవ్రమైన నేరంగా పేర్కొంటూ ప్రస్తుతం కేసుకు సంబంధించిన విచారణ పూర్తి కాగానే నిందితులకు కఠిన శిక్ష విధిస్తామన్నారు. విద్యార్థి దశలో ఎంతో ప్రతిభ కలిగి కృష్ణా విశ్వవిద్యాలయం నుంచి ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో బంగారు పతకం సాధించిన శ్రీవిద్య, ప్రైవేట్ కళాశాల నుంచి ఉద్యోగ అవకాశాన్ని పొందడంతో పాటు ఇటీవల రాసిన ఆర్ ఆర్ బి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి తన సత్తా నిరూపించుకుందని, ఎంతో బంగారు భవిష్యత్తు కలిగిన ఆమె జీవితం విషాదకరంగా ముగియటం జీర్ణించుకోలేని సంఘటన అన్నారు. ఏ ఆడపిల్లకైనా పెళ్లి అనేది ఎన్నో ఆశలు, కలలతో కొత్త జీవితాన్ని ప్రసాదిస్తుందని, అయితే కాళ్ల పారాణి ఆరకముందే అత్తింటి వారి వరకట్న వేధింపులకు గురై విషాదంతో మరణించడం చాలా బాధాకరమన్నారు. బాధితురాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుపై జాప్యం చేయకుండా పోలీసులు వెంటనే స్పందించి కేసు నమోదు చేశారని, ప్రస్తుతం కేసు విచారణ కొనసాగుతోందని, దీనిని మరింత వేగవంతం చేసి బాధితురాలి కోరిక మేరకు నిందితులకు కఠిన శిక్షపడేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో మరి ఏ మహిళకు ఇలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకు, అత్తింటి వారింట్లో ఆడపిల్లలకు ఎదురయ్యే సమస్యలను తల్లిదండ్రుల దృష్టికి తీసుకురావాలని, అందుకు రక్షణ కల్పించడానికి వన్ స్టాప్ సెంటర్లు, మహిళా పోలీస్ స్టేషన్, మహిళా కమిషన్ వంటివి అండగా ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆడపిల్లలు ఫిర్యాదు చేయడంలో సంకోచించవద్దని, సమస్యలను ఎదుర్కోవడంలో ధైర్యంగా ఉండాలని, సొంత కాళ్ళ మీద నిలబడేందుకు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు.ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్, డి.ఎస్.పి ధీరజ్ వినీల్, తహసిల్దార్ మస్తాన్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు తదితరులు ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ తో పాటు ఉన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య....

-మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్సై మహమ్మద్ మొహీనుద్దీన్....



**కొల్చారం,ఆగస్టు11(సూర్య రేఖ):** ఆర్థిక ఇబ్బందులు తాళలేక కుటుంబ పోషణ భారంగా మారి ఓ వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం. మండల పరిధిలోని చిన్నగనాపూర్ గ్రామానికి చెందిన మైసగల్ల పురుషోత్తం(32) కూలి నాలి చేసుకొని జీవనం కొనసాగించేవాడు. గ్రామంలో సరైన పని లేకపోవడంతో గత కొద్ది నెలల క్రితం హైదరాబాద్ వలస వెళ్లారు. అక్కడ కొద్ది రోజులు పని చేసిన తర్వాత మళ్లీ నెల క్రితం స్వగ్రామానికి తిరిగి వచ్చి ఏ పని చేయకుండా జులాయిగా తిరిగేవాడు. మృతునికి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పనిచేయక జులాయిగా తిరగడంతో కుటుంబపోషణ భారంగా మారి ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆదివారం మృతుని భార్య చర్చికి వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోని దూలానికి పాలిస్టర్ చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మధ్యాహ్నం సమయంలో మృతుని భార్య కవిత ఇంటికి వచ్చేసరికి భర్త దూలానికి వేలాడుచుండగా వెంటనే ఏడుస్తూ మరిదికి తెలియపరచగా అతను వచ్చి దూలానికి వేలాడుతున్న పురుషోత్తమును కిందికి దింపి 108 లో మెదక్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య మైసగల్ల కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్ వెల్లడించారు.

# బిజినెస్

## మారుతి కార్ల భద్రతపై కీలక ముందడుగు

### తగ్గిన బంగారం ధరలు



బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు దూసుకెళ్తున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి, వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరిగిన విషయం తెలిసిందే.. బంగారం ధర పదిగ్రాములు ఏకంగా లక్షా 3 వేలు దాటింది. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు దూసుకెళ్తున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి, వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరిగిన విషయం తెలిసిందే.. బంగారం ధర పదిగ్రాములు ఏకంగా లక్షా 3 వేలు దాటింది.. ఈ క్రమంలోనే.. బంగారం ధరలు తాజాగా తగ్గాయి.. ఆగస్టు 11 సోమవారం ఉదయం నమోదైన ధరల ప్రకారం.. దేశియంగా బంగారం ధర పది గ్రాములపై రూ.760 మేర ధర తగ్గింది.24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.760 మేర ధర తగ్గి.. రూ.1,02,280 గా ఉంది..22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.700 మేర ధర తగ్గి.. రూ.93,750 కి చేరుకుంది.వెండి కిలో ధర రూ.1,17000 లుగా ఉంది. సిల్వర్ ధర స్థిరంగా కొనసాగుతోంది. అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,02,280 ఉంటే.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.93,750 ఉంది. కిలో వెండి ధర రూ.1,27,000 గా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,02,280, 22 క్యారెట్ల ధర రూ.93,750 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,27,000 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,02,430, 22 క్యారెట్ల ధర రూ.93,900 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,17,000 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,02,280, 22 క్యారెట్ల ధర రూ.93,750 ఉంది. వెండి ధర కిలో రూ.1,17,000 ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,02,280 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.93,750 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,27,000 ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,02,280, 22 క్యారెట్ల ధర రూ.93,750 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,17,000 ఉంది.

### చిన్న పరిశ్రమలకు శరాఘాతం

భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)లకు శరఘాతంగా మారాయి. యూఎస్ విధించిన 50 శాతం భారీ సుంకాలతో ఎంఎస్ఎంఈ ఎగుమతి దారులు తీవ్ర ఆందోళనకు గురవుతోన్నారు. ఇప్పటికే వేసిన సుంకానికి మరో 25 శాతం పెంచడంతో మొత్తం 50 శాతానికి చేరిన విషయం తెలిసిందే. ట్రంప్ చర్యలు అత్యంత షాకింగ్‌గా ఉన్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఈఓ) పేర్కొంది. ”ట్రంప్ చర్యలు భారత ఎగుమతులకు తీవ్రమైన ఎదురుదెబ్బ. యూఎస్ మార్కెట్‌కు వెళ్తున్న మన ఎగుమతులలో దాదాపు 55 శాతం నేరుగా ప్రభావితమవుతాయి. ఎగుమతిదారులపై ఖర్చు భారం పెరగనుంది. దీనివల్ల తక్కువ సుంకాలను ఎదుర్కొనే దేశాల ఎగుమతిదారులతో పోలిస్తే మన ఎగుమతిదారులు 30-35 శాతం పోటీతత్వ నష్టాన్ని చవి చూడాల్సి ఉంటుంది’ అని ఎఫ్ఐఈఓ డైరెక్టర్ జనరల్ అజరు సహారు తెలిపారు. అధిక టారిఫ్‌లు ముఖ్యంగా టెక్స్‌టైల్స్, మెరైన్ ఉత్పత్తులు (రొయ్యలు), లెదర్ రంగాలను తీవ్రంగా దెబ్బతీయనున్నాయి. ఆగస్టు 7 నుంచే తొలి దశ 25 శాతం సుంకాలు అమల్లోకి రావడంతో ఇప్పటికే అనేక ఆర్డర్లు నిలిచిపోయాయని పారిశ్రామిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ కొత్త సుంకాలతో భారతీయ వస్తువులు అమెరికాలో అత్యధిక దిగుమతి సుంకం రేటును ఎదుర్కొంటున్నాయి. ఇది బ్రెజిల్‌తో సమానంగా ఉంది. ”ఎంఎస్ఎంఈలు నడిపే అనేక రంగాలకు ఈ ఆకస్మిక వ్యయాలు, టారీఫ్‌ల పెరుగుదలను భరించడం సాధ్యం కాదు. లాభాలు ఇప్పటికే తక్కువగా ఉన్నాయి. ఈ అదనపు దెబ్బ వల్ల ఎగుమతిదారులు దీర్ఘకాల క్లయింట్‌లను కోల్పోయే ప్రమాదం ఉంది.


భారతదేశపు అగ్రగామి కార్ల తయారీదారు మారుతి సుజుకి భద్రత విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా, కంపెనీ నెక్సా మరియు అరీనా సెగ్మెంట్లకు సంబంధించి అధునాతన భద్రతా ఫీచర్లను తీసుకొచ్చింది. ముఖ్యంగా, వారి తాజా డిజైర్ మోడల్ దీచీజూ్రా నుంచి 5-స్టార్ రేటింగ్‌ను సొంతం చేసుకోవడం గర్వకారణం. ఇది భారతదేశంలో అతి మొదటి 5-స్టార్ సేఫ్టీ రేటింగ్ పొందిన సెడాన్‌గా నిలిచింది. నెక్సా రిటైల్ చానెల్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మారుతి రెండు సేఫ్టీ ఇనిషియేటివ్‌లను లాంచ్ చేసింది ు 'నెక్సా సేఫ్టీ షీల్డ్' మరియు 'అరీనా సేఫ్టీ షీల్డ్'. ఈ సందర్భంగా మారుతి సుజుకి సీనియర్ ఎగ్జిక్యూటివ్ పార్థో బెనర్జీ మాట్లాడుతూ, 'వాహన భద్రతకు కంపెనీ ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తోంది. కొత్త నిబంధనలు రావడానికి ముందే మేము చర్యలు చేపట్టాం,' అని తెలిపారు. ఇప్పటికే 14 మోడళ్లలో 6 ఎయిర్‌బ్యాగ్‌లను స్టాండర్డ్‌గా అందిస్తోంది మారుతి. దీనితో పాటు ఈఎస్‌పీ (ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్), హిల్ హోల్డ్ అసిస్ట్, ఏబీఎస్ విత్ ఈబీడీ, రివర్స్ పార్కింగ్ సెన్సార్లు వంటి కీలక భద్రతా ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి. %xూాఖీ×శ% చైల్డ్ సీటింగ్ యాంకరేజ్‌లు కూడా అన్ని కార్లలో ఉండటం విశేషం.ఇన్విక్టో, గ్రాండ్ విటారా వంటి ప్రీమియం వేరియంట్లలో మరింతగా సేఫ్టీ అప్గ్రేడ్ చేశారు. ఇందులో లెవెల్-2 ాఖూూ, 360 డిగ్రీ కెమెరా, హెడ్స్-అప్ డిస్‌ప్లే వంటి అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి. ఇవి డ్రైవింగ్‌ను స్మార్ట్‌గా, సురక్షితంగా మార్చేలా పనిచేస్తాయి. అత్యధికంగా ఎదురుచూసిన డిజైర్ 5-స్టార్ రేటింగ్ సాధించింది. ఇది మారుతి భద్రతా ప్రమాణాల పట్ల చూపుతున్న నిబద్ధతను నిరూపిస్తుంది. బాలెనో మోడల్ కూడా



4-స్టార్ రేటింగ్ సాధించడం గమనార్హం. ఈ విజయాల వెనుక కంపెనీ కఠినమైన టెస్టింగ్ విధానాలు ఉన్నాయి.రోహ్‌తక్‌లోని మారుతి యొక్క =డఱ సెంటర్‌లో ప్రతి మోడల్‌ను 50కిపైగా క్రాష్ టెస్టులకు గురిచేస్తున్నారు. ఇందుకు కంపెనీ రూ. 3,800 కోట్లు వెచ్చించింది. హ్యాచ్‌బ్యాక్‌లు నుండి ఎస్‌యూవీల వరకు అన్ని వాహనాలను తగిన భద్రతా ప్రమాణాలతో మార్కెట్లోకి తీసుకురావడమే మారుతి లక్ష్యం.మారుతి సుజుకి తీసుకుంటున్న ఈ చర్యలు వినియోగదారుల భద్రతకు పెద్ద బూస్ట్. ప్రతి ప్రయాణం సురక్షితంగా సాగాలన్న ధ్యేయంతోనే మారుతి ముందడుగు వేస్తోంది. వారి మాటలకంటే, తీసుకుంటున్న చర్యలే దీనికి నిదర్శనం.

## ఈ వారం 4 కొత్త ఐపీఓలు

ఈ వారం మార్కెట్‌లోకి నాలుగు కొత్త తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)లు రానున్నాయి. ప్రధాన విభాగంలో పటేల్ రిటెయిల్, శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్, రీగల్ రీసోర్సెస్, బ్లూస్టోన్ జువెలరీ అండ్ లైఫ్‌స్టైల్ కంపెనీలు నిధులు సమీకరించనున్నాయి.గత వారం ప్రారంభమైన జేఎస్‌డబ్ల్యూ సిమెంట్, ఆల్ టైమ్ ప్లాస్టిక్స్ ఐపీఓలు నేడు ముగియనున్నాయి. ఇక గత వారం ఐపీఓలు ముగించుకున్న నాలెడ్జ్ రియాల్టీ ట్రస్ట్, హైవే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌లు ఎక్స్ఛేంజీల్లో అరంగేట్రం చేయనున్నాయి.సూపర్‌మార్కెట్ స్టోర్లు నిర్వహించే పటేల్ రిటెయిల్ ఐపీఓ ఆగస్టు 19న ప్రారంభమై 21న ముగియనుంది. ఇష్యూలో భాగంగా 85.18 లక్షల తాజా షేర్లను, ఆఫర్ ఫర్ సేల్‌లో 10.02 లక్షల షేర్లను ప్రమోటర్లు విక్రయించనున్నారు. ఈ ఐపీఓ పరిమాణం రూ.250- 300 కోట్లుగా ఉండొచ్చని మర్చంట్ బ్యాంకింగ్ వర్గాలు తెలిపాయి. షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ సొల్యూషన్స్ అందించే శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్ ఐపీఓ 19న ప్రారంభమై 21న ముగుస్తుంది. పూర్తిగా తాజా షేర్ల ఇష్యూ అయిన ఈ ఐపీఓలో కంపెనీ 1.63 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనుంది.బ్లూస్టోన్ జువెలరీ అండ్ లైఫ్‌స్టైల్ ఐపీఓ 11న ప్రారంభమై 13న ముగుస్తుంది. ఇందుకు ధరల శ్రేణిగా రూ.492-517 నిర్ణయించారు. కంపెనీ ఐపీఓ ద్వారా రూ.1540.65 కోట్లు సమీకరించనుంది. రిటెయిల్ మదుపర్లు కనీసం 29 షేర్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.ః రీగల్ రీసోర్సెస్ ఐపీఓ 12న ప్రారంభమై 14న ముగియనుంది. ఇందుకు ధరల శ్రేణిగా రూ.96-102 నిర్ణయించారు. రిటెయిల్ మదుపర్లు కనీసం 144 షేర్లకు దరఖాస్తు చేసుకోవాలి. కంపెనీ ఐపీఓ ద్వారా రూ.306 కోట్లు సమీకరించనుంది.




ఐపీఓకు రావడానికి ముందు నిధులు సమీకరించనున్నట్లు భారత్‌పే సీఈఓ నళిన్ నేగి పేర్కొన్నారు. అయితే మార్కెట్ పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడే ఐపీఓకు వస్తామని, ఈ ఆర్థిక సంవత్సరంలో ఐపీఓ ఉండకపోవచ్చని స్పష్టం చేశారు. ఉద్యోగుల స్టాక్ ఓనర్‌షిప్ ప్రణాళికను మినహాయించిన తర్వాత నిర్వహణ లాభాన్ని కంపెనీ ప్రకటించిన విషయం తెలిసిందే.

# స్పోర్ట్స్

## 'అతడొక టాలెంటెడ్ ప్లేయర్.. చేజేతులా కెరీర్ నాశనం చేసుకున్నాడు'

'అతడి బ్యాటింగ్‌ను చూస్తుంటే సచిన్, సెహ్వాగ్‌లు గుర్తొస్తున్నారు. అతడు తన టెక్నిక్‌తో బ్రియాన్ లారాను తలపించాడు' పృథ్వీ షా తన అరంగేట్ర టెస్టులో సెంచరీ సాధించిన తర్వాత అప్పటి భారత ప్రధాన కోచ్ రవిశాస్త్రి నోటి నుంచి వచ్చిన మాటలవి. కానీ రవిశాస్త్రి నమ్మకాన్ని పృథ్వీ షా ఏ మాత్రం నిలబెట్టుకులేకపోయాడు. తన కెరీర్‌ను అద్భుతంగా ఆరంభించిన ఈ ముంబై క్రికెటర్.. క్రమంగా ఫిట్‌నెస్, ఫామ్ లేమితో భారత జట్టుకు దూరమయ్యాడు. తన ఏడేళ్ల కెరీర్‌లో భారత్ తరఫున అన్ని ఫార్మాట్లలో కలిపి 12 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్ విషయాన్ని పక్కన పెడితే ప్రొఫెషనల్ క్రికెట్‌కే అతడు 8 నెలలగా దూరంగా ఉన్నాడు. అండర్-19 ప్రపంచకప్‌లో పృథ్వీషా సారథ్యంలో ఆడిన శుబ్‌మన్ గిల్, అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్‌లు సూపర్ స్టార్లగా ఎదిగితే.. ఈ ముంబైకర్ మాత్రం అధఃపాతాళానికి దిగజారిపోయాడు. రాబోయే రంజీ సీజన్‌కు ముందు ముంబై క్రికెట్ అసోషియేషన్‌తో తెగదెంపులు




చేసుకున్న పృథ్వీ షా తన మకాంను మహారాష్ట్రకు మార్చాడు. ఇక తాజాగా పృథ్వీ షా కెరీర్ పతనంపై రోహిత్ శర్మ చిన్ననాటి కోచ్ దినేష్ లాడ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పృథ్వీ షా కెరీర్ ఇలా అవ్వడం తనకు ఎంతో బాధ కలిగిస్తుందని ఆయన అన్నారు. "పృథ్వీ షా తన 10 సంవత్సరాల వయస్సు నుంచి నాకు తెలుసు. అతడు చాలా ప్రతిభావంతుడైన ఆటగాడు. అయితే కెరీర్‌ను విజయవంతంగా మలుచుకోవడం మన చేతుల్లోనే ఉంటుంది. పృథ్వీ విషయంలో ఏమి జరిగిందో నాకు అయితే స్పష్టంగా తెలియదు. కానీ ఇప్పటికీ అతడు టాలెంటెడ్ క్రికెటరే. . దురదృష్టవశాత్తు తప్పుడు మార్గంలో వెళ్లి తన క్రికెట్ కెరీర్‌ను నాశనం చేసుకున్నాడు. పృథ్వీ షా లాంటి బ్యాటర్లు భారత క్రికెట్‌లో ఇప్పుడూ చాలా మంది ఉన్నారు. వైభవ్ సూర్యవంశీ,ఆయుష్ మాత్రే యువ సంచలనాలు ఈ కోవకు చెందిన వారే. వీరు కచ్చింగా ఫ్యూచర్ స్టార్లగా ఎదుగుతారు. భారత క్రికెట్ ప్రస్తుతం టాప్‌లో ఉందని" గౌరవ్ మంగళాని పాడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో లాడ్ పేర్కొన్నాడు.

## ఫిట్‌నెస్‌పై పాండ్యా ఫోకస్.. ఆసియా కప్ స్క్వాడ్‌లో ఉంటాడా!

టీ20 వరల్డ్ కప్ హీరో హార్దిక్ పాండ్యా పునరాగమనానికి సిద్ధమవుతున్నాడు. వచ్చే నెలలో ప్రారంభం కానున్న ఆసియా కప్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకునేందుకు ఫిట్‌నెస్‌పై దృష్టి సారించాడు. యూఏఈ వేదికగా జరుగబోయే ఈ టోర్నీకి సమయం దగ్గరపడుతుండడంతో ఫిట్‌నెస్ టెస్టులో పాస్ అయ్యేందుకు చెమటోడ్చుతున్నాడు పాండ్యా. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో పాండ్యా తన ఫిట్‌నెస్‌కు మెరుగులు దిద్దుకోనున్నాడు. ఆగస్టు 11, ఆగస్టు 12.. రెండు రోజులు ఎన్‌సీఏలోని బృందం ఈ పేస్ ఆల్‌రౌండర్ పరీక్షలు నిర్వహించింది. అన్ని టెస్టుల్లోనూ సత్తా చాటితే ఆసియా కప్ ఎంపికకు పాండ్యా అందుబాటులో ఉండే అవకాశముంది. టైమ్స్ ఆఫ్ ఇ ఇండియా కథనం ప్రకారం.. జూలై మధ్య నుంచే పాండ్యా ముంబైలో తన వర్కవుట్ రొటీన్‌ను షురూ చేశాడు. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ పోస్ట్ ద్వారా అభిమానులకు హింట్ ఇచ్చాడీ స్టార్ ప్లేయర్. ఎన్‌సీఏలో చిన్న ట్రిప్ ఉంది అని ఆదివారం ఒక క్యాప్షన్ పెట్టిన పాండ్యా.. తన పునరాగమనంపై అప్డేట్ ఇచ్చాడు. నిరుడు పొట్టి ప్రపంచ కప్, ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ విజయంలో పాండ్యా కీలక పాత్ర పోషించాడు. టీ20 ఫార్మాట్‌లో జరుగబోయే ఆసియా కప్ సెప్టెంబర్ 9న ప్రారంభం కానుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా మొదలవ్వనున్న ఈ టోర్నీకి స్క్వాడ్ ఎంపిక భారత సెలెక్టర్లకు సవాల్‌గా మారింది. ఎందుకుంటే.. జూన్‌లో స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ చేయించుకున్న సూర్యయాదవ్ యాదవ్ కోలుకునే దశలో ఉన్నాడు. ఈ మిస్టర్ 360 సైతం ఫిట్‌నెస్ కోసం ఎన్‌సీఏలో చేరాడు. మ్యాచ్ విన్నర్ అయిన పాండ్యా సైతం ఫిట్‌నెస్



చాటుకోవాల్సి ఉంది. ఇద్దరూ కీలక ఆటగాళ్లు కావడంతో.. త్వరగా ఫిట్‌నెస్ నిరూపించుకోవాలని యావత్ క్రీడాలోకం కోరుకుంటోంది.

### చీఫ్ సెలెక్టర్‌గా ఉంటే అంబానీని ఒప్పించేవాడిని.. బుమ్రా ఐదు టెస్టులు ఆడేవాడు..!



భారత జట్టుతో సిరీస్ అంటే చాలు 'అయ్యో జస్ప్రీత్ బుమ్రా' ఉన్నాడని ప్రత్యర్థులు బెంబేలెత్తిపోతారు. అలాంటిది ఈ యార్కర్ కింగ్ తరచూ గాయాలపాలవ్వడంతో పాటు కొన్ని మ్యాచ్‌లే ఆడుతుండడం టీమిండియాను దెబ్బతీస్తోంది. ఈమధ్యే ముగిసిన అండర్సన్ -టెండూల్కర్ ట్రోఫీలో అదే జరిగింది. ప్రధాన పేసర్ అయిన బుమ్రా మూడు మ్యాచ్‌లే ఆడడంతో శుభ్‌మన్ గిల్ సేన సిరీస్ పంచుకోవాల్సి వచ్చిందని పలువురు మాజీలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వెటరన్ ప్లేయర్ దిలీప్ వెంగ్‌సర్కార్ సైతం ఇదే మాట అంటున్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో బుమ్రా మూడు మ్యాచ్‌లకే పరిమితం అయ్యాడు. దాంతో, బౌలింగ్ భారం సిరాజ్‌తో పాటు ఆకాశ్ దీప్, ప్రసిధ్‌లపై పడింది. ఒకవేళ బుమ్రా అన్ని టెస్టులు ఆడిఉంటే సిరీస్ భారత్ సొంతమయ్యేదని వెంగ్‌సర్కార్ అభిప్రాయపడుతున్నాడు. 'బుమ్రా ఐపీఎల్‌లో ఎవర్‌గ్రీన్ బౌలర్. కానీ, ఐపీఎల్ ప్రదర్శనను ఎవరు గుర్తుపెట్టుకుంటారు. సిరాజ్‌నే చూడండి.. ఓవల్ టెస్టులో అతడి సింహ గర్జనను అభిమానులు కలకాలం యాది చేసుకుంటారు. అలానే.. బ్యాటింగ్‌లో కెప్టెన్ గిల్, రాహుల్, యశస్వీ, పంత్‌ల ఆట ఎప్పటికీ చిరస్మరణీయమే. వాషింగ్టన్ సుందర్ ఆల్‌రౌండర్‌గా గొప్ప ప్రదర్శన కనబరిచాడు. బుల్లెట్ బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లను వణికించాల్సిన బుమ్రా మాత్రం మూడు మ్యాచ్‌లకే పరిమితం అయ్యాడు. అతడు గనకు ఐదుకు ఐదు టెస్టులు ఆడిఉంటే సిరీస్ గిల్ సేన చేతికి చిక్కేది' అని దిగ్గజ ఆటగాడు వెల్లడించాడు. అంతేకాదు తాను సెలెక్టర్ అయి ఉంటే మాత్రం ముంబై ఇండియన్స్ యాజమాన్యాన్ని ఒప్పించి బుమ్రాపై వర్క్ లోడ్ పడకుండా చూసేవాడినని వెంగ్‌సర్కార్ అన్నాడు. 'నేను భారత చీఫ్ సెలెక్టర్ పదవిలో ఉంటే బుమ్రాను కొన్ని ఐపీఎల్ మ్యాచ్‌లు మాత్రమే ఆడించేలా అంబానీని ఒప్పించేవాడిని. ఇంగ్లండ్ సిరీస్ ముందు జరిగిన 18వ సీజన్‌లో అతడిని ప్రధాన మ్యాచ్‌లకే పరిమితం చేసేలా చూసేవాడిని. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ముంబై ఫ్రాంచైజీ కూడా సంతోషంగా అంగీకరించేది' అని వెంగ్‌సర్కార్ పేర్కొన్నాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో బుమ్రా.. మూడు టెస్టుల్లో 14 వికెట్లు పడగొట్టాడు. ఓవల్ టెస్టులో సంచలన స్పెల్‌తో జట్టుకు చరిత్రాత్మక విక్టరీ అందించిన సిరాజ్ మొత్తంగా 23 వికెట్లు కూల్చాడు.



# ఆ గెలుపు నాగ్ దే. టాలీవుడ్ చరిత్రలో తొలిసారి!

అక్కినేని నాగార్జున అకస్మాత్తుగా అన్ని సోషల్ మీడియా వేదికలపైనా వైరల్‌గా మారారు. దీనికి కారణం ఆయన తాజాగా నటించిన కూలీ సినిమా.. త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమా ఇప్పటికే టీజర్ లాంచ్ అయి సూపర్ డూపర్ హిట్ అంచనాలను అందుకుంది. మరీ ముఖ్యంగా ఈ టీజర్‌లో నాగార్జున లుక్ బాగా క్లిక్ అయింది. నాగార్జున తన సినీ జీవితంలో తొలిసారిగా విలన్ గా నటిస్తుండడం దక్షిణాది ప్రేక్షకుల్లో ఉత్కంఠ రేకెత్తిస్తోంది. అందుకు తగ్గట్టే నాగార్జున రోల్ అత్యంత స్టైలిష్‌గా తీర్చిదిద్దినట్టు తెలుస్తుండడం కూడా నాగ్ అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచేసింది. నిజానికి ఈ సినిమా లో విలన్ పాత్ర ను ఎంచుకోవడం పట్ల మొదట్లో నాగ్ ఫ్యాన్స్ కొంత ఇబ్బంది పడ్డారనేది నిర్వివాదం. అయితే తాజా అప్ డేట్స్‌తో వారిలో కూడా ఫుల్ జోష్ కనిపిస్తోంది. ప్రీ రిలీజ్ వేడుకలో నాగార్జున తన వయసులో సగం తగ్గిపోయినట్టు కనపడ్డారు. అంతేకాకుండా లోకేష్ కనగరాజ్ తన పాత్రను అద్భుతంగా తీర్చిదిద్దారని నాగ్ స్వయంగా చెప్పడం, తాను నాగార్జున అభిమానినని లోకేష్ అనడం... కూడా అభిమానుల్లో ఉత్సాహం నింపింది. ప్రీ రిలీజ్‌లో నాగ్ లుక్, ఆయన మాటలు ఆయన గురించి తలైవా రజనీ కాంత్ పొగడ్తలు... సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. ముఖ్యంగా టీజర్‌లో నాగార్జున తన హెయిర్‌ని కుడి చేత్తో వెనక్కి తోస్తున్న బిట్‌ను ఫ్యాన్స్ తెగ వైరల్ చేస్తున్నారు. ఏతావాతా కూలీ సినిమా విడుదలకు ముందే ఒక విషయం మాత్రం రూఢీ అయిపోతోంది. ఈ సినిమాలో నాగార్జున పాత్ర అనూహ్యంగా ఉండబోతోందని. రజనీకాంత్ లాంటి వీర మాస్ హీరోకి సమ ఉజ్జీగా ఆయన తెరపై విలన్ రోల్‌లో దుమ్మురేపనున్నారని. ఈ నేపథ్యంలో మరోసారి సీనియర్ హీరోల పాత్రల ఎంపిక ప్రస్తావనకు వస్తోంది. ప్రస్తుతం నాగార్జునతో పాటు ఆయన సమకాలీకులు ఒకనాటి అగ్ర హీరోలు ముగ్గురు ఇంకా ఫుల్ యాక్టివ్‌గా ఉన్న విషయం తెలిసిందే. అయితే వీరెవరూ సాహసించని రీతిలో నాగార్జున తన పాత్రల ఎంపికను అమాంతం మార్చుకుని ఈ విషయంలో అందర్నీ దాటేశారు. సీనియర్ హీరోల్లో నాగార్జున గ్లామర్‌తో పోటీపడే వారు ఎవరూ లేరనేది నిజం. అయినప్పటికీ వయసుకు తగ్గట్టుగా మార్పు చేర్పులు చేసుకుంటున్నారు. కుబేర సినిమాలో డీ గ్లామర్ రోల్ పోషించి, కూలీ లో ఏకంగా విలన్ పాత్రకు కూడా సై అనడం ద్వారా ఒక నటుడికి సినిమా కలెక్షన్లు, ఇమేజ్‌లు మాత్రమే కాదు వైవిధ్య భరిత పాత్రల్లో నటించానన్న తృప్తి కూడా చాలా అవసరమని చెప్పకనే చెప్పారు. నిన్నే పెళ్లాడుతా తో గ్రీకు వీరుడి ఇమేజ్ తెచ్చుకుని వెంటనే అన్నమయ్య లాంటి పాత్ర చేసిన నాటి దమ్మూ ధైర్యం, తెగువనే ఇప్పటికీ చూపిస్తున్నారు నాగార్జున. అందుకే.. టాలీవుడ్ చరిత్ర లో తొలిసారిగా... సినిమా విడుదల కాకముందే జనం మనసులు గెలిచిన విలన్ అనిపించుకుంటున్నారు.


# ఉబికే పరువాలతో కైపెక్కిస్తున్న తమన్నా భాటియా




# డేటింగ్ రూమర్స్‌పై మృణాల్ ఠాకుర్ క్లారిటీ

సినిమా ఇండస్ట్రీలో హీరోహీరోయిన్ల గురించి ఎప్పటికప్పుడు ఏదో ఒక రూమర్ వినిపిస్తూనే ఉంటుంది. కొన్నిసార్లు లైట్ తీసుకునేలా ఉంటాయి. కొన్నిసార్లు మాత్రం నిజమేనేమో అనిపిస్తాయి. కొన్నిరోజుల క్రితం అలా.. ధనుష్-మృణాల్ డేటింగ్‌లో ఉన్నారనే ఓ రూమర్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఒకటి రెండు వీడియోలు కూడా వైరల్ కావడంతో ఇది నిజమేనని అందరూ అనుకున్నారు. అయితే ఈ డేటింగ్ పుకార్లకు బలం చేకూర్చేలా కొన్ని విషయాలు కనిపించాయి. ధనుష్ ప్రస్తుతం భార్య నుంచి విడాకులు తీసుకుని సింగిల్‌గానే ఉంటున్నాడు. అలాంటిది మృణాల్.. రీసెంట్‌గా జరిగిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' ప్రీమియర్?లో ధనుష్‌తో చనువుగా కనిపించడం, అలానే ధనుష్ అక్కలు ఇద్దర్ని ఇన్ స్టాలో మృణాల్ ఫాలో అవుతుండటం లాంటివి చూసి డేటింగ్ నిజమని అందరూ భావించారు. ఇప్పుడు ఈ విషయమై స్వయంగా మృణాల్ ఠాకుర్ స్పందించింది. అసలెం జరిగిందో చెప్పుకొచ్చింది. 'ధనుష్ నాకు మంచి ఫ్రెండ్ మాత్రమే. ఈ రూమర్స్ గురించి నాకు కూడా తెలుసు. నిజం చెప్పాలంటే అవి చాలా ఫన్నీగా అనిపించాయి. 'సన్ ఆఫ్ సర్దార్ 2' ఈవెంట్‌కి ఆయన రావడాన్ని అందరూ తప్పుగా అర్థం చేసుకున్నారు. ధనుష్-అజయ్ దేవగణ్ క్లోజ్ ఫ్రెండ్స్. అజయ్ పిలిస్తేనే ధనుష్.. ఆ కార్యక్రమానికి వచ్చాడు. మా ఇద్దరం కలిసి కనిపించినంత మాత్రాన మా మధ్య ఏదో జరుగుతున్నట్లు కాదు' అని మృణాల్ చెప్పుకొచ్చింది. సీరియల్స్ నుంచి సినిమా హీరోయిన్‌గా మారిన మృణాల్.. 'సీతారామం' సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. తర్వాత 'హాయ్ నాన్న'తో మరో సక్సెస్ అందుకుంది. కానీ విజయ్ దేవరకొండతో చేసిన 'ఫ్యామిలీ స్టార్' ఫ్లాప్ అయింది. అప్పటినుంచి హిందీలోనే వరస సినిమాలు చేస్తోంది. కానీ అన్నీ ఫెయిల్ అవుతూ వస్తున్నాయి. లేటెస్ట్‌గా వచ్చిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' కూడా ఫ్లాప్ అయింది.






# టైగర్ ష్రాఫ్ 'బాఘీ 4' టీజర్ విడుదల

బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బాఘీ 4'. ఈ సినిమాకు కన్నడ దర్శకుడు ఎ. హర్ష దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాత సాజిద్ నడియాడ్‌వాలా కథ, స్క్రీన్‌ప్లేను అందించడంతో పాటు నిర్మాతగా వ్యవహరించాడు. ఈ చిత్రం సెప్టెంబర్ 5, 2025న విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. 'బాఘీ' ఫ్రాంఛైజీలో రాబోతున్న నాలుగో చిత్రమిది. ఇందులో సంజయ్ దత్ విలన్‌గా నటిస్తుండగా.. సోనమ్ బజ్వా, హర్నాజ్ సంధు ముఖ్య పాత్రల్లో నటించారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,